## మెదక్ జిల్లా యువఉత్సవ్ యువభారత్ కార్యక్రమాలు



3

తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 09 మార్చి 2025 | పేజీలు-18









# నిబంధనలకి నీళ్లు..... ఆహార్యాలె హద్దు..

గోరంత అనుమతులు కొండంత నిర్మాణాలు.

నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు ఉండవా.

కొంతమంది అధికారులు అమ్యామ్యలకు బానిసలై అక్రమ నిర్మాణాల వైపుకన్నెత్తికుడాచూడని వైనం.

పట్టణ ప్రణాళికకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు పట్టణ అభివృద్ధికి అడ్డు.

అక్రమ నిర్మాణాల వల్ల నీటి వనరులు, గాలి కాలుష్యం పెరుగుతుంన్నా పట్టించికొని వైనం..

ప్రజా భద్రతకు ముప్పు, అనుమతులు బేఖాతారు చేస్తూ నిర్మించిన భవనాలు భూకంపాలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రమాదకరంగా మారతాయి.

అక్రమ అంతస్తులు నిరోధించే చర్యలు ఉండవా.

చట్టాలను కఠినంగా అమలు చేయకపోవడం, అక్రమనలకు అజ్యం పోస్తున్నది.

అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు అమలుచెయ్యాలి.

# ధర్మో రక్షతి రక్షితః

ధర్మం తల్లి లాంటిది - మతానికి ధర్మం ముఖ్యం

సనాతన ధర్మం చాలా ముఖ్యమైనది.. -భగవంతుడు చైతన్య స్వరూపం ఒక్కటే

భగవంతుని చేరుకోవాలంటే సనాతన ధర్మమే.. సర్వ మానవ సౌభ్రాతృత్వం తో ముందుకు వెళదాం

ఋషి పరంపరను కొనసాగించుకుందాం

ప్రయాగ్రాజ్ మహా కుంభమేళాలో రాజశ్యామల నవరాత్రులు జరుపుకోవడం మంగళ ప్రదం

శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శికామణి అవధూత గిరి మహారాజ్

శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ మహంత్ పరమహంస పరివ్రాజకాచార్య, మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్



# నిబంధనలకి నీళ్లు.... ఆహార్యాలె హద్దు.

**ప్రజాజ్యోతి,మర్చి 08,,కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం జీ హెచ్ యం సి సర్కిల్ 26, అక్రమనిర్మానాలు,చట్టవిరుద్ధంగా నిర్మించిన భవన నిర్మాణాలు. ఇవి పట్టణాభివృద్ధికి, పర్యావరణానికి, నీటి సమస్యలకి, డ్రైనేజీ వ్యవస్తకి ప్రజా భద్రతకు పెద్ద ముప్పు అని తెలీసినా ఏల్లాట్టి చెర్యలు తీసుకోకపోవడంతో అధికారుల వైఫాల్యం అని అనుకుంటున్నారు. కుత్బుల్లాపూర్ జీ హెచ్ యం సీ సర్కిల్ 26 లో అక్రమ భవన నిర్మాణదారులతో స్థానిక పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అక్రమ నిర్మాణదారులు ఇచ్చే అమ్య అమ్య లకు కక్కుర్తిపడి అక్రమ నిర్మాణాలకు అండ గా నీలుస్తున్నారాని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. జీ ం2 అంతస్థుల అనుమతులతో ఐదు అంతస్తులు మరియు పెంట్ నిర్మస్తూ ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అని బహాటంగా అనుకుంటున్నారు. చట్టాలను కఠినంగా అమలు చేయకపోవడం, అక్రమనలకు అజ్యం పోస్తున్నది అని అక్రమనిర్మాణలపై ఫిర్యాదులు అందుతున్నా, పలు వార్తాపత్రికల్లో వార్తా కథనాలు వెలువడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది, అందుకు నిదర్శనం ఇవి.!

**ప్రాకాశం పంతులు నగర్, రుదమేస్త్రి నగర్ :-**
జీ ంటూ అనుమతులతో అదనపు అంతస్తూ నిర్మాణం త్వర త్వరగా ముగించి కలర్లు దిద్దడంతో అక్రమం సక్రమం అవుతదా, ఏలాంట్టి సెట్ బ్యాకులు లేకుండా నిర్మించి... హడావిడిగా స్కూల్ బోర్డు లు తగిలించడం తో సక్రమంఐయిాందా. ఇల్లాట్టి కలర్లు ముందస్తు వెలుపలి భాగం ముగించి కలర్లు రుద్దడం పరిపాటీగా మారింది అని చెప్పుకుంటున్నారు. దీనిని ఆదర్శం గా తీసుకొని ప్రక్కన మరో నిర్మాణం ముందస్తు వెలుపలి భాగం ముగించి కలర్లు రుద్దడం ప్రారంభం అయింది. జీ ంటూ అనుమతులతో పెంట్ నిర్మాణం కుడా కొనసాగుతున్న వైనం. ఇలా నిర్మిస్తున్న నిర్మానాలు జీ హెచ్ యం సీ సర్కిల్ 26 టౌన్ ప్లానింగ్ అధికారులకు కానుబడటంలేదా... చూసి చూడనట్టు వదిలేస్తున్నారా అని పలువురు చేర్చిచు కుంటున్నారు.

**గాజులరామారం మల్లారెడ్డి నగర్:-**
గాజులరామారం మల్లారెడ్డి నగర్, రోడ్డు నెంబర్ 8లో జీ ంటూ అనుమతులతో అదనపు అంతస్టులు నిర్మిస్తున్నా అటువైపు కన్నెత్తిచూడని పట్టణ ప్రణాలిక అధికారులు. కొందరు ఇ నిర్మాణం ఒక ప్రభుత్వఅధికారిది, ఆ అధికారికి కొందరు రాజకీయ నాయకులసహకారం వున్నది ఏవ్వరు దీనిజోలికి రారు అని చెప్పడం చాలా విచిత్రంగావున్నది అని చెప్పుకుంటున్నారు. ఒక ప్రభుత్వఅధికారికి మున్సిపల్ నిబంధనలు వర్తిచవా ఇష్ట రాజ్యమేనా, సాధారణ ప్రజలకు మాత్రం అన్ని అనుమతులు చట్ట ప్రకారమే ఉండాలి లేదు అంటే చట్టప్రకారం చెర్యలు తీసుకుంట్టారు, పేదవాడికి ఒక న్యాయం పైస ఉన్నోడికి మరో న్యాయంమా స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇ నిర్మానాలపై సర్కిల్ 26 పట్టణ ప్రణాళిక అధికారులు చెర్యలు తీసుకోవాలని, క్షేత్రస్తాయి లో పై అధికారులు పరిశీలన జరిపి చెర్యలు తీసుకొని జీ హెచ్ యం సీ అదాయానికి గండి పడకుండాచూడాలని పలువురు కోరుతున్నారు.

## హైదరాబాద్ వేదికగా ఫిషరీస్ స్టార్టప్ కాన్‌క్లేవ్ 2.0ను నిర్వహిస్తున్న మత్స్య శాఖ

మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎమ్ఓఎఫ్ఏహెహెచ్%ఽ%డీ) ఆధ్వర్యంలో మత్స్య శాఖ తెలంగాణాలోని హైదరాబాద్‌లో వేదికగా మత్స్య రంగ అంకురసంస్థల సదస్సు 2.0ను నిర్వహించింది. మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖల మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్, ఆ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పి.ఎస్. బఘేల్, నీతి ఆయోగ్ సభ్యులు ప్రొఫెసర్ రమేశ్ చంద్‌లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మత్స్య రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం కోసం మత్స్య శాఖ ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0ను నిర్వహించింది.




ఈ కార్యక్రమంలో భాగంగా తయారీ, అనుబంధ రంగాల్లో అంకుర సంస్థలకు ఊతమిచ్చే లక్ష్యంతో ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0ను ప్రారంభించారు. మత్స్య, ఆక్వా రంగంలో వినూత్న అంకుర సంస్థలను గుర్తించి, వాటికి అవసరమైన మద్దతునిస్తూ వాటిని ప్రోత్సహించడం, అలాగే వ్యవస్థాపకతను, సాంకేతిక పురోగతిని పెంపొందించడం ఈ కార్యక్రమ లక్ష్యం. ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0లో విజేతలుగా నిలిచే 10 అంకుర సంస్థలకు రూ. 1 కోటి నిధులను సమకూర్చడం ద్వారా మద్దతునందించనున్నారు. విజేతగా నిలిచే ప్రతి ప్రతిపాదన కోసం ఐసీఎఆర్, ఎన్ఎఫ్‌డీబీ లేదా మత్స్య శాఖ ఆధ్వర్యంలోని ఇతర అనుబంధ సంస్థల నుంచి నిర్మాణాత్మక ఇంక్యుబేషన్ మద్దతు అందించనున్నారు. అంకుర సంస్థలకు మార్గదర్శకం చేస్తూ, వాటి సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను అందించడం, వాటి ఉత్పత్తులు, సేవలను తగిన నాణ్యతో సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావడం కోసం వారికి తయారీ రంగంలో మౌలిక సదుపాయాలను వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడంలో ఈ ఇంక్యుబేటర్స్ కీలక పాత్ర పోషిస్తాయి. మత్స్య రంగ అంకురసంస్థల సదస్సు 2.0లో భాగంగా పీఎమ్-ఎమ్‌కేఎస్ఎస్‌వై ప్రయోజనాలను విస్తరించే లక్ష్యంతో ఎన్ఎఫ్‌డీపీ మొబైల్ యాప్‌ను మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖల మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ ప్రారంభించారు. ఆ శాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ ఎస్.పి.ఎస్. బఘెల్, నీతి ఆయోగ్ సభ్యులు ప్రొఫెసర్ రమేశ్ చంద్. ఇతర ప్రతినిధులు, సదస్సులో పాల్గొంటున్న అంకుర సంస్థలు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఎన్ఎఫ్‌డీపీ మొబైల్ యాప్ ఇప్పుడు గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది. వినియోగదారులు ముఖ్యంగా అంకుర సంస్థలు వివిధ విభాగాలను గురించి తెలుసుకోవడానికి, పథకం ప్రయోజనాలను పొందడానికి ఈ యాప్ సులభమైన ఇంటర్‌ఫేస్‌ను అందిస్తుంది. ప్రధానమంత్రి మత్స్య సమృద్ధి సహ-యోజన (పీఎం-ఎంకేఎస్ఎస్‌వై) పథకం కింద రూపొందించిన ఎన్ఎఫ్‌డీపీ యాప్ మత్స్యకారులు, ఆక్వా రైతులు, విక్రేతలు, ప్రాసెసర్ల కోసం డిజిటల్ వర్క్-ఐడెంటిటీస్‌ను రూపొందించే వేదికగా పనిచేస్తుంది. ఇది అధికారిక ఆర్థిక, సంక్షేమ రంగాల ఏకీకరణ సజావుగా జరిగేందుకు వీలు కల్పిస్తుంది. వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందుటను ఈ మొబైల్ అప్లికేషన్ సులభతరం చేస్తుంది, బహుళ విభాగాలను గురించి తెలుసుకోవడానికి, పథకం ప్రయోజనాలను పొందడానికి వినియోగదారుల హితమైన ఇంటర్‌ఫేస్‌ను ఇది అందిస్తుంది. ఎన్ఎఫ్‌డీపీ మొబైల్ డిజిటల్ రిజిస్ట్రేషన్ ను ప్రారంభించి, పీఎం-ఎంకేఎస్ఎస్‌వై, ఆర్థిక సాయం, బీమా, శిక్షణా కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా మత్స్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. స్వయంగా నమోదుచేసుకునే వారి కోసం రూ. 100 ప్రోత్సాహకాన్ని, సీఎస్‌సీ, వీఎల్ఈ ద్వారా నమోదు చేసుకునే వారికి రూ. 76 నగదును అందిస్తుంది. డిజిటల్ ఇంటిగ్రేషన్, మెరుగైన ట్రేసెబిలిటీ, మార్కెట్ అనుసంధానాల ద్వారా సహకార సంస్థలను బలోపేతం చేయడం, సంబంధిత వ్యక్తులందరికీ అవకాశాలను విస్తరించడం దీని లక్ష్యం. 19 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లతో, ఈ ప్లాట్‌ఫామ్ మత్స్యకారుల సంఘాలను అధికారిక ఆర్థిక, ప్రభుత్వ వ్యవస్థలతో అనుసంధానిస్తూ వాటికి సాధికారత కల్పిస్తోంది.

## ధర్మో రక్షతి రక్షితః

**సంగారెడ్డి, మార్చ్ 8, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

వాగర్థావివ సంప్రుక్తౌ వాగర్థావివ ప్రతిపత్తయే జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ ధర్మో రక్షతి రక్షితః ధర్మం తల్లి లాంటిదని ఆ సనాతన ధర్మాన్ని కలకాలం కాపాడుకోవాలని మతానికి ధర్మం ముఖ్యమని శ్రీ దత్తగిరి మహారాజ్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శికామణి అవధూత గిరి మహరాజ్ శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ మహంత్ పరమహంస పరివ్రాజకాచార్య, మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ లు అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్ ఎస్ గార్డెన్ లో సంగారెడ్డి వీరశైవ జంగమ సమాజం ఆధ్వర్యంలో శనివారం శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ దత్తగిరి మహారాజ్ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖమణి అవధూతగిరి మహారాజ్, శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ మహంత్ పరమహంస పరివ్రాజ కాచార్య, మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహరాజ్ లు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

ముందుగా శ్రీ దత్తగిరి మహారాజ్ సంగారెడ్డి శాఖ ఆశ్రమం నుండి ఎస్ ఎస్ గార్డెన్ వరకు శ్రీ దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతులకు రథయాత్రను ఘనంగా నిర్వహించారు. ఎస్ఎస్ గార్డెన్ లో పీఠాధిపతులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి 1008 డాక్టర్ మహంత్ పరమహంస పరివ్రాజకాచార్య మహామండలేశ్వర్ సిద్దేశ్వర ఆనంద్ గిరి మహారాజు మాట్లాడుతూ నేటి సమాజంలో ధర్మాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ముఖ్యంగా యువతపై ఉందని, ధర్మం తల్లి లాంటిదని ఉద్బోధించారు. నేడు సమాజంలో కులాలతో కొమ్ములాటలు కాకుండా మతానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇటీవల ప్రయాగరాజులో జరిగిన మహా కుంభమేళాలో శ్రీ దత్తగిరి మహారాజా ఆశ్రమం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు. పవిత్రమైన కుంభమేళాలో శాయి స్నానాలు, మంగళ వ్రత పూజలు, పారాయణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ప్రతి సంవత్సరం సంగారెడ్డి శాఖ ఆశ్రమంలో జరిగే శ్రీ రాజ్యశ్యామల నవరాత్రోత్సవాల కార్యక్రమాలు ఈసారి మహాకుంభమేళాలు జరుపుకోవడం చాలా ప్రశస్తం, శుభప్రదం అన్నారు. ఈ మహా కుంభమేళాలో అఖిలభారత జూన అకాడమీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ ఆచార్య అవదేశానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో మన శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం చేస్తున్న సేవలను, కార్యక్రమాలను గుర్తించి పీఠాధిపతులకు పరమహంస పరివ్రాజకాచార్య తోపాటు 1008 మహామండలేశ్వర్ అనే బిరుదును ఇవ్వడం జరిగింది ఆయన వివరించారు . ప్రతి ఒక్కరూ నేడు సమాజం శ్రేయస్సు కోసం పాటు పడాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. ఎందుకంటే ఒకప్పుడు అఖండ భారతంగా ఉన్న భారతదేశం ఇప్పటికే చాలా భాగాలను కోల్పోవడం జరిగిందన్నారు. పాకిస్తాన్, ఇరాన్, ఇరాక్ , ఆఫ్ఘనిస్తాన్ , బంగ్లాదేశ్ లను కోల్పోవడం అందరికీ తెలిసిన విషయమే ఆయన గుర్తు చేశారు. పూర్వీకులు చేసిన పుణ్యం పిల్లలకు దక్కుతుందని అందరూ అదే మార్గంలో నడవాలి అన్నారు. మన సమాజంలో మహిళలకు సమాన హక్కు, సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. బ్రహ్మ , విష్ణు , మహేశ్వరలే తమ పత్నులకు ఎలాంటి స్థానం కల్పించారో వారు గుర్తు చేశారు. సమాజం మాతృదేవోభవ , పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ అనే నానుడితో ముందుకు వెళ్లాలని హితో పలికారు.

ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ మహారాజు విశ్వా నందగిరి మహారాజ్, శ్రీ నందిని మాతాజీ, శ్రీ శ్రీ రాజయ్య స్వామి, శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ ట్రస్ట్ అధ్యక్షులు అల్లాడి వీరేశం, సంగారెడ్డి వీరశైవ జంగామ సమాజం అర్చక బృందం, శివకోటి, అయ్యప్ప స్వామి, శివశక్తి, ఆశ్రమ అధ్యయన అర్చక బృందం, సంగారెడ్డి జంగామ సమాజం సభ్యులు వీరేశం, చంద్రశేఖర్ , ప్రభాకర్, అడివయ్య స్వామి, వివిధ సమాజాల నాయకులు మటన్ బిక్షపతి, మధు శేఖర్ , అశోక్ బాబు, మల్లికార్జున్ పాటిల్ , విఠల్ రెడ్డి , గణేష్, మల్లికార్జున్, అశోక్ రాజ్ , శివరాజ్ , శేఖర్, అమర్నాత్గౌ, రీశ్వర్, మహిళ నాయకురాలు శశికళ, కరుణ, మంజుల కౌలాస్ , వీరమణి, గీత, శోభ తదితరులు.

## భవిష్యత్తులో ఏం సాధించాలనే మీకంటూ ఒక కలల పుస్తకాన్ని ఏర్పాటు చేసుకోవాలి

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద**

మెదక్ (ప్రజాజ్యోతి), 08 మార్చి–2025

మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని మెదక్ ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో మెదక్ అవుట్డోర్ స్టేడియం నందు జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద హాజరై విద్యార్థులతో సరదాగా ఫుట్బాల్ ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు సాధించిన విజయాలు – వారికి ఉన్న అడ్డంకులు, అనుభవిస్తున్న సమస్యలు వాటి పరిష్కారం ఆలోచించ డానికి ఏర్పాటు చేసే కార్యక్రమమే ఈ మహిళా దినోత్సవం అన్నారు. ఇక్కడున్న క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని వచ్చేసారి మరింతమంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. భవిష్యత్తులో ఏం సాధించాలనే విషయమై మీకంటూ ఒక కలల పుస్తకాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మీ కాళ్ళ మీద మీరు నిలబడే లాగా మీకంటూ ఒక వ్యక్తిత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మీ ఆర్థిక మరియు భావ స్వాతంత్రం మీ చేతుల్లో ఉండేలాగా మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గర్వపడాలి. మీ మీద నిర్ణయాధికారం స్వేచ్ఛ మీకు ఇవ్వగలగాలి ఆ రకమైన స్థాయికి మీరు ఎదగాలని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కలెక్టర్ సహకారంతో బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంలో అన్ని క్రీడలలో జాతీయస్థాయిలో రాణించిన జిల్లా క్రీడాకారులకు(బాలికలు మరియు మహిళలకు) స్పోర్ట్స్ కిట్స్ అందజేశామన్నారు. చేగుంట, నర్సాపూర్, తూప్రాన్, మనోహరాబాద్, కౌడిపల్లి, మెదక్ మరియు పాపన్నపేట మండలాల నుండి సాఫ్ట్ బాల్, హ్యాండ్ బాల్, ఫుట్బాల్, క్రికెట్, జిమ్నాస్టిక్స్, వాలీబాల్ మరియు




అథ్లెటిక్స్ క్రీడలలో మెదక్ జిల్లా తరఫున ఎంపికై జాతీయస్థాయి పోటీల లో మంచి ప్రావీణ్యం కనబడుచారన్నారు. జిల్లా యువజన మరియు క్రీడాశాఖ అధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ సహకారంతో ఫుట్బాల్ క్రీడాకారులు నిత్యం శిక్షణ పొందడానికి ఇప్పటికే 8 టిప్పర్ల ఇసుకను ఫుట్బాల్ గ్రౌండ్లో వేయడం జరిగిందన్నారు. తద్వారా ఫుట్బాల్ ఆడేందుకు క్రీడాకారులకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం (స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ) జిల్లా మిషన్ సమన్వయకర్త సంతోష, నిర్వాహకులు మెదక్ ఫుట్బాల్ అకాడమీ అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ, వినయ్ సభ్యులు రామచందర్, ప్రశాంత్ ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ బాధ్యులు గోపాల్ గౌడ్, బాలకృష్ణ రామ్ చందర్ వ్యాయామ ఉపాధ్యా యులు శ్రీనివాస్ రావు, శ్యాం సుందర్ శర్మ, మహిపాల్, రాజేందర్, డ్పా నరేష్, శ్యామ్, దేవేందర్ రెడ్డి, గోవర్ధన్, మెదక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్ మరియు ఉపాధ్యక్షులు ఎంఎల్ఎన్ రెడ్డి శిక్షకులు ప్రకాష్ మరియు స్టేడియం బాధ్యులు సాయిబాబ పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా యువఉత్సవ్ యువభారత్ కార్యక్రమాలు

**– 15 నుండి 29 సంవత్సరాల యువతులకు మహిళలకు సాంస్కృతిక సైన్స్ వక్తృత్వ పోటీలు**

**– ఈనెల 11న మెదక్ డిగ్రీ కళాశాలలో పోటీలు పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

**– జిల్లా నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి**

రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 8

కేంద్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మరియు అవేర్నెస్ అభివృద్ధి సాధికారిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా స్థాయి యువ ఉత్సవ్ యువభారత్ మహిళా లకు సైన్స్ ఫెయిర్ సాంస్కృతిక వక్తృత్వ వ్యాసరచన కార్యక్రమాలతో పాటు ఆరు విభాగాల్లో పోటీలు జరుగు తాయని జిల్లా నెహ్రు యువక కేంద్ర కోఆర్డినేటర్ కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు జిల్లా క్రీడ యువజన సర్వీసుల శాఖ అధికారి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంల లో సమావేశమై ఈనెల 11న మెదక్ డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు అందులో భాగంగా ఒక గోడ పత్రికను విడుదల చేశారు ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్



లు ఎన్ఎస్ ఎస్ పి ఓ ఎన్సిసి ఏఎన్ఓ సంస్థలతో సమన్వయం చెంది ద్వారా నెహ్రూ యువ ఉత్సవ్ యువ భారత్ కార్యక్రమాలను విజయ వంతం చేయడానికి విస్తృత ప్రచారం కల్పించాలని వారు ఒక ప్రకటన లో కోరారు 15 నుండి 29 సంవత్సరాల వయసు కలిగిన యువతి యువకులు వారు రిజిస్ట్రేషన్ చేసు కోవాల్సిందిగా వారు తెలిపారు కార్య క్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సురేష్ ఎన్వైతే కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ అధికారులు మురళి వెంకటేశ్వర్లు తదితరు లు పాల్గొన్నారు.

## యువజ్యోతి యూత్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో మహిళా వాక్తాన్ కార్యక్రమం

**– యువభారత్ యువ ఉత్సవ్ కేంద్ర మంత్రుల శాఖ ఆధ్వర్యంలో నేడు ఉదయం 8 గంటల నుండి మహిళలకి వాక్తాన్ కార్యక్రమం**

రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 8

ప్రపంచ మహిళా దినోత్సవం మరియు కేంద్ర యువజన సర్వీసులు క్రీడల అవగాహన ఉపాధి శాఖ ఆధ్వర్యంలో 9 నుండి 11 వ తారీకు వరకు యువ ఉత్సవ్ యువభారత్ అనే కార్యక్రమాలను జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో చేపట్టిన సందర్భంగా నేడు రామాంపేట స్థానిక యువజ్యోతి యూత్ అండ్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 మంది మహిళ యూత్ కార్యక్రమంలో వాక్ తాన్ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి సుమారు రెండు కిలోమీటర్లు మార్కెట్ యార్డ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు 100 మంది మహిళ యూత్ యువతులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు ఈ కార్యక్రమానికి యువజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని




ప్రజల్లో శక్తిసామర్థ్యాలకు యువభారత్ నుండి జరిగే కార్యక్రమాలు ఆరోగ్యం మరియు అవగాహన స్ఫూర్తిని కలిగించడానికి సహకరించాలని ఆయన కోరారు అలాగే మెదక్ డిగ్రీ కాలేజ్ లో 11 వ తారీఖున జరిగే ఇవ్వోచ్చావ్ కార్యక్రమం లో 19 నుండి 29 వరకు మహిళలు యువతులు సైన్స్ ఫెయిర్ మరియు సాంస్కృత క వత్తృత్వవ్యాసాలకు రచన పోటీలకు పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకోవడానికి 9000752850. పేర్లు నమోదు చేసుకోగలరు అని ఆయన తెలిపారు.

## పంచముఖ ఆంజనేయ ఆలయంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి పూజలు




మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లా కేంద్ర మైన మెదక్ లోని పంచముఖ ఆంజనేయ ఆలయంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం కుటుంబ సమేతంగా ఆయన మెదక్ పట్టణంలోని గోసముద్రతీరంలో వెలసిన శ్రీ పంచముఖ ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చనా ప్రత్యేక పూజలు అనంతరం ఆయనను ఆలయ వంశాను గత ధర్మకర్త కాకులవరం మధుసూదనాచారి శాలువాలతో సన్మానించారు అంజిరెడ్డి ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కరీంనగర్ నిజాంబాద్ మెదక్ అదిలాబాద్ నియోజకవర్గం నుండి గెలుపొందారు. ఆయన పంచముఖ ఆంజనేయస్వామి పై గల విశ్వాసంతో గెలిచిన వెంటనే వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయురాలి పై చర్య తీసుకోవాలి

**–కేవీపీఎస్, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్**

కంగ్టి, మార్చి 8(ప్రజాజ్యోతి)




రెండు రోజుల క్రితం పూల చెట్లకు నీళ్లు పోయలేదని మండల కేంద్రమైన కంగ్టి కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినిలకు కొట్టిన మ్యాథ్స్ టీచర్ సురేఖ పై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కింది దొడ్డి సతీష్ అన్నారు. మోకాళ్ళపై, మోచేతిపై కొట్టడం వల్లకాళ్ళు చేతులకు గాయాల యాయని చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులు ఇలా కసాయిగా మారి కనీసం ఆసుపత్రికి సైతం తీసుకెళ్లకుండా జరిగిన విషయం బయటికి రాకుండ జాగ్రత పడడం ఏంటని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు పలకరించడానికి వచ్చే వరకు ఈ విషయం బయటికి రాకుండ ఎంత జాగ్రత తీసుకున్నారో అర్థం చేసుకుని జిల్లా అధికారులు ఆమె పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సురేష్ పాల్గొన్నారు.

## మహిళా శక్తి ప్రపంచానికి చాటి చెప్పాలి కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ

**– జగదీర్ గుట్టలో కాంగ్రెస్ పార్టీ**

కుత్బుల్లాపూర్ మార్చ్ 8(ప్రజా జ్యోతి )

నాయకురాలు మహిళా సమైక్య అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో మహిళా శక్తిని చూపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు చట్టసభలలో రిజర్వేషన్ అమలు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు తిప్పి కొట్టాలని అన్నారు తరువాత సికింద్రాబాద్ మహిళా దినోత్సవ సీఎం బహిరంగ సభకు మహిళలు కదిలి వెళ్లారు కార్యక్రమంలో సమైక్య నాయకులు శాంతి యూనిస్ సత్యలక్ష్మి సులోచన గద్దమీద కళావతి లక్ష్మి సత్యలక్ష్మి జయమ్మ ఇతరులు పాల్గొన్నారు.

## బి సి సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి నియామకం



కుత్బుల్లాపూర్ మార్చ్ 8(ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర 'బి సి సంక్షేమ సంఘం' రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా పూర్వ మహబూబ్ నగర్, ప్రస్తుత నగరకర్నూల్ జిల్లా కు చెందిన ఎల్. శ్రావణి నియమితులయ్యారు. ఈ మేరకు బి సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తన చేతుల మీదుగా శ్రావణికి 'నియామక పత్రం' అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. బి సి లు ముఖ్యంగా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి, అభివృద్ధిలోకి వచ్చి బిసిల ఆకాంక్షలు నెరవేర్చేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎల్ శ్రావణి మాట్లాడుతూ తనను ఒక మహిళగా గుర్తించి, అధ్యక్షుడు తనపై పెద్ద బాధ్యత ఇచ్చాడని, తనకు ఇచ్చిన బాధ్యత ను ఒక 'పాలమూరు బిడ్డ' గా ముందు ఉంది అందరికి న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేసారు. కార్యక్రమంలో నీల వెంకటేష్, జనార్దన్, పగిడాల సుధాకర్, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుపుకున్న మహిళా దినోత్సవం



జహీరాబాద్, మార్చ్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండల కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ. అంతర్జాతీయ మహిళా దినోత్సవం, చరిత్ర అంతటా మహిళల బలం, స్థితిస్థాపకత మరియు నాయకత్వానికి మేము వందనం చేస్తున్నాము. సమాన అవకాశాలు మరియు పురోగతి ద్వారా మహిళలను సాధికారపరచడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు, ప్రతి స్త్రీ గౌరవం మరియు స్వేచ్ఛతో అభివృద్ధి చెందే భవిష్యత్తును నిర్మిద్దాం" అనిపార్టీ పేర్కొంది. ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పటేల్ తన సందేశంలో దేశవ్యాప్తంగా ఉన్న మహిళలందరికీతన శుభాకాంక్షలు తెలిపారు."అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా, నేను అందరు సోదరీమణులు మరియు కుమార్తెలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ముస్లిం మైనార్టీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :



దుద్దెడ ముస్లిం మైనార్టీ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా ఎండి అక్బర్ పాషా, ఉపాధ్యక్షునిగా అబ్దుల్ నబీ, ప్రధాన కార్యదర్శిగా నూరొద్దిన్, క్యాషియర్ గా నవీద్, సలహాదారులుగా సల్మాన్, గూడ్ సాబ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తామని, ప్రభుత్వం నుండి అందే సంక్షేమ ఫలాలను ప్రతీ ఒక్క పేద ముస్లిం కుటుంబానికీ అందేలా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రఫీయొద్దిన్, మొహినొద్దిన్, జబ్బార్, షాదుల్ , అక్రమ్, సల్మాన్,అజ్గర్, అస్లాం సమీర్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

## బిఅంబీర్ చెరువులో మురుగు నీరు కలవకుండా చర్యలు చేపట్టాలి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మార్చ్ 8(ప్రజా జ్యోతి )



పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబీర్ చెరువు పరిరక్షణకై చేపట్టవలసిన చర్యల పై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులు, నిజాంపేట్ కార్పొరేషన్ కు చెందిన ప్రజా ప్రతినిధుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ పథకం కింద ఎన్నో చెరువులను అభివృద్ధిపరిచి మురుగునీరు కలవకుండా మురుగునీరు మళ్లింపు చర్యలు చేపట్టి సమీప కాలనీ వాసులకు ఉపయోగపడేలా ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేసే విధంగా చెరువులను అభివృద్ధి పరచామన్నారు. అదేవిధంగా అంబీర్ చెరువులో కూడా మురుగునీరు కలవకుండా మురుగునీరు మళ్లింపు చర్యలను చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి 22వ డివిజన్ ఎన్ఆర్ఐ కాలనీలో అసంపూర్తిగా మిగిలి పోయిన సిసి రోడ్డు, డ్రైనేజీ పనుల పై కాలనీవాసులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తిచేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఇరిగేషన్ డిఈ నరేంద్ర, మున్సిపల్ డీఈ దాసయ్య, ఏఈ లక్ష్మీ నారాయణ, నాయకులు శ్రీకర్ గుప్తా, జశ్వంత్, సాంబశివా రెడ్డి, శిల్ప, సాయి, ప్రదీప్, గురుమూర్తి, ఎన్ఆర్ఐ కాలనీ వాసులు సాయిరాజ్, సుబ్బరాజు, శివ, తేజ, త్రినేత్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలి భయాన్ని వీడాలి విజయాన్ని సాధించాలి

**– కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ముదిరాజ్ అమల**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చంపాపేట్ డివిజన్లోని మాధవ నగర్ కాలనీలో అమలా ముదిరాజ్ వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి మహిళలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కుటుంబంలో వారి పిల్లల్ని చక్కగా చదివించి ఒక ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రుల ప్రోత్సాహం పిల్లలకి ఎంతో అవసరమని చక్కటి నడవడిక మంచి ఆలోచనలు పోటీ తత్వం నేటి పిల్లలలో ఉండాలని దైవభక్తి దేశభక్తి అన్ని రంగాలలో చట్టసభలలో కూడా మహిళలకు పురుషులతో సమానంగా రిజర్వేషన్ కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు పాల్గొని మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి మరియు చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ పాల్గొని వారు మాట్లాడుతూ మహిళా మహిళలు అంటే ఒక ఇంటికే పరిమితం కాకుండా స్వతగా ధైర్యంగా ఎవరి కాళ్ళ మీద వాళ్ళ నిలబడడాన్ని ఆడదంటే అబల కాదు ఆదిశక్తి పరాశక్తి మహిళలు లేనిదే సృష్టి లేదు మహిళలను అధైర్య పడకుండా ఎవరి కాళ్ళ పైన వాళ్ళ నిలబడడం దేశానికి ఆదర్శమని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఊరుకొండ రమాదేవి భూషణ్ ఉష సుజాత సిల్వర్ యాదమ్మ సిల్వర్ మాధవి గోకుల్ సరోజ పద్మ ముదిరాజ్ లలిత ముదిరాజ్ ప్రసన్న ముదిరాజ్ కవిత స్రవంతి రజిని విద్యాసాగర్ గౌని భాను ప్రకాష్ రెడ్డి కొత్తపేట ప్రభాకర్ యమ్మ భాష నరసింహారెడ్డి గోగు శేఖర్ రెడ్డి ఊరుకొండ శ్రీనివాస్ ఉపేందర్ కార్తీక్ దీపక్ మొదలగువారు పాల్గొని మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళా సాధికారత సాధిద్దాం

**– నేదునూరి జ్యోతి మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

కుత్బుల్లాపూర్ మార్చ్ 8(ప్రజా జ్యోతి )



శ్రామిక మహిళల పనిగంటల తగ్గింపు కోసం సమాన పనికి సమాన వేతనల కోసం జీవన పరిస్థితులను మేరుగు కోసం ఆరోగ్య హక్కులు మహిళలకు రక్షణ,నిర్వహించిన మహిళా పోరాటల సాధించిన ఘనతకు నిర్వహించిన మహిళా దినోత్సవాలు ఉత్సవాలుగా మారుతున్నాయని మహిళల హక్కులు హరించబడుతున్నాయనింగ సమానత్వం మహిళల పై దాడులు పెరుగుతున్నాయని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి ఆవేదన వెలిగించారు మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో ఉజ్జిని హైమావతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ కేంద్రాల్లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భేటీ పడవో బేటీ బచావో వంటి నినాదాలు కాగితాలకే పరిమితం అయ్యా యని మహిళల పై దాడులు అత్యాచారాలు పెరుగుతున్న నిందితులను బహిరంగంగా సమర్థించడం జరుగుతుందని ఆసిఫా ఉన్నావ్ అత్రాస్ బిలకీస్ భానో మణిపూర్ లాంటి దారుణ సంఘటనలలో న్యాయం కొరకు ఏ ళ్ల తరబడి పోరాడవలసిన పరిస్థితి దాపురించిందని జ్యోతి విమర్శించారు సనాతన ధర్మం పేరుతో మహిళలను రెండవ స్థాయి పౌరులుగా చూస్తున్నారని రాజకీయ స్వార్థం కోసం మహిళలపై అసభ్య వ్యా ఖ్యలు చేస్తున్నారని మహిళల వ్యాపార వస్తువుగా చూస్తున్నారని మద్యం మత్తులో మహిళల పై హింస పెరిగిపోతుందని వీటిని అరి కట్టడంలో పాలకులు తీవ్రంగా విపల మైనారని ఆరోపించారు మహిళల పై అత్యాచారాలు అరికట్టడానికి సామాజిక అసమానతలు రూపు మాపడానికి మహిళలంతా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు మహిళా సమాఖ్య రాష్ట్ర కోశాధికారి జ్ . లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు లైసెన్సులు ఇవ్వడం వల్ల మద్యం మత్తులో మహిళలపై దాడులకు పాల్పడుతున్నారని గంజాయి వంటి మాదకద్రవ్యాలు మత్తు లో యువత పక్కదోన పడుతున్నారని పబ్బుల సంస్కృతితో నాగరిక పేరు తో విష సంస్కృతి విలయ తాండవం చేస్తుందని పోరాడు సాధించుకున్న చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని అసంఘటిత రంగాలలో పని చేసే మహిళలకు సరైన వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పోష కాహారం లోపంతోటి చాలామంది మహిళలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని అందరికీ ఆరోగ్యం అందరికీ విద్య బాధ్యత ప్రభుత్వాలు దే నని లక్ష్మి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురా లు మాధవి, సహాయ కార్యదర్శి ప్రమీల, నర్సమ్మ,పి . సింధురి, అరుణ దేవి వి.లక్ష్మి, మహేశ్వరి, గోవిందమ్మ, కీర్తన, సి. హెచ నాగమణి, సోమేశ్వ రి తదితరులు పాల్గొన్నారు.

# పీచే రాగడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

**జహీరాబాద్, మార్చ్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )**

కోహిర్ మండలం పిచరగడ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తేదీ 8 మార్చి 2025 నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పట్లోళ్ల సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కేంద్రం సంగారెడ్డికి చెందిన శ్రీ విప్లవ రెడ్డి, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మరియు ఎలక్ట్రిక్ సిటీ డిపార్ట్మెంట్ అంజయ్య పాల్గొని పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తమ వంతు సాయంగా పరీక్షా ప్యాడ్లు, పెన్నులు మరియు సర్టిఫికెట్ ఫైల్స్ అందించడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి అంజయ్య మాట్లాడుతూ వేదిక పైన కూర్చున్న మేమందరం కూడా ప్రభుత్వ పాఠశాల లోనే చదువుకున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను బోధించే ఉపాధ్యాయులు ఉంటా రన్నారు. వారు విద్యతోపాటు విద్యార్థు లకు నైతిక విలువలను కూడా నేర్పుతారన్నారు. యోగ, ధ్యానం చేయడం వల్ల విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులుపట్లోళ్ల సురేష్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు సేవా గుణం కూడా ఉండాలన్నారు. మరి ముఖ్యంగా కొందరు విద్యార్థులు చిన్నవయసులోనే చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చెడు వ్యసనాలకు




దూరంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు పలికారు. మార్చి నెలలో జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలలో అత్యధిక విద్యార్థులు 10 జీపీఏ సాధించి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు అంకితం చేయాలన్నారు. మా పాఠశాల విద్యార్థులకు సహాయం అందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారి సేవ దృక్పథాన్ని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ గురు లింగయ్య, కాలేశా వలి, ఎల్సి మేడం, పద్మయ్య, స్వాతి, శరణప్ప, హెప్సిబా మరియు పాఠశాల తాజా మాజీ విద్యా కమిటీ చైర్మన్ కె కృష్ణ పాల్గొన్నారు.

# మహిళ ఎదుగుతేనే సమాజం మనుగడ

**– యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు**

మహిళ అన్ని రంగాలుగా ఎదిగితేనే సమాజం మనుగడ సాగుతుందని మాజీ ఎమ్మెల్యే బక్కిని నర్సింహులు అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సంధర్బంగా యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యాలయంలో సంస్థ మహిళలతో పాటు ఇతర మహిళలకు సన్మానం కార్యక్రమం చేశారు. నేటి సమాజంలో చాలా మంది మైండ్‌లో బిడ్డ పుడితేనే భద్రత ఉండదు, కొడుకు పుడితేనే భద్రత ఉంటుందనే భావన ఉందని, కాని ఆ భావన నిజం కాదన్నారు. కూతురు పెళ్లి చేసి పంపించినా తల్లిదండ్రుల మీదనే ఎక్కువ ప్రేమ కొనసాగుతుందన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థలో మహిళా ప్రాతినిధ్యాన్ని మరింత పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్




రాజేంద్ర పల్నాటి, గ్రేటర్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, అడ్వైజర్ బోర్డు మెంబర్ గాధిరాజు స్రవంతి, మహిళ అధ్యక్షురాలు గీతానంద్, ప్రధాన కార్యదర్శి స్వప్న, ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీవాణి, సునిత, జాతీయ కార్య వర్గ సభ్యులు వరికుప్పల గంగాధర్, నాగేంద్ర, నాయకులు వెంకటేశ్ గౌడ్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు 3 నేలల వేతనాలు చెల్లించాలి

**– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**– వేతనాలు చెల్లించన యెడల మార్చి 15 నుంచి విధుల బహిష్కరణ**

**చేవెళ్ల మార్చి 08(ప్రజా జ్యోతి):**

గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షులు నాగేష్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహా గ్రీన్ ఛానల్ ద్వారా జనవరి 1 నుండి వేతనాలు చెల్లిస్తామని చెప్పారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెంటనే వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ టి ఓ లలో నిలిచిపోయిన బకాయిలు వేతనాలు వెంటనే విడుదల చేయాలని గ్రామపంచాయతీ బ్యాంకు ఖాతాలపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక పూట పని విధానం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే కార్మికుల మూడు నెలల బకాయి వేతనాలను చెల్లించాలని లేనిపక్షంలో మార్చి 15 నుంచి విధులు బహిష్కరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ యూనియన్ డివిజన్ మహిళా కన్వీనర్ సుజాత, భూపాల్, స్వామి, రామచందర్, నీల సుజాత, గట్టయ్య రాజు, తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**– సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ**



**జహీరాబాద్, మార్చ్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )**

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ, జూనియర్ సివిల్ జడ్జి డి. శ్రీధర్ సంయుక్తంగా నిర్వహించి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.న్యాయమూర్తులు మహిళలను గౌరించడం మన సంప్రదాయం అని గుర్తు చేశారు. మహిళలు అన్నిరంగాల్లో రానించాలని సూచించారు. ప్రభుత్వం కూడా మహిళలకు అన్నిరంగాల్లో అవకాశం ఇస్తుందని, వాటిని మహిళ లందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సిబ్బందులకు, మహిళా న్యాయమూర్తులకు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మానెన్న, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి స్త్రీ లేకపోతే సృష్టి లేదు.

**– అడ్వకేట్ రోహిణి రెడ్డి**



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

స్త్రీ లేకపోతే సమాజమే లేదని, మహిళలను గౌరవించడం అందరి బాధ్యత అని అడ్వకేట్ రోహిణి రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హాసిని ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రోహిణి రెడ్డి పాల్గొని నిర్వాహకురాలు ప్రసన్నతో కలిసి పలువురు మహిళలను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ పురుషులు అనే తేడా లేకుండా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు అన్నారు. మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు ఉచిత శిక్షణ ఇస్తున్నందుకు హాసిని శిక్షణ కేంద్రం సభ్యులను అభినందించారు. భారత రాజ్యాంగం మహిళల రక్షణ కోసం అనేక అమలు కురుస్తుందన్నారు. మహిళా లోకానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మ, విజయ, మమతా పలువురు పాల్గొన్నారు.

# శైలగిరి హాస్పిటల్ సేవలు భేష్.



జగదేవపూర్.మార్చి 08 (ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండల కేంద్రములో శైలగిరి హాస్పిటల్లో డా" రమేష్ ఎంబిబిఎస్ ఎండి న్యూరో ఫిజీషియన్ జేమీకేర్ ఫాలోమీ హాస్పిటల్ వారు ప్రతి శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు గత ఆరు నెలలుగా పేదలకు తక్కువ ఖర్చుతో అదునాతన పరికరాలతో వైద్య సేవలందిస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చే పేదలకు నరాల బలహీనత, కండరాల బలహీనత, బీపీ,షుగర్ లతో పాటు పలు రకాల దీర్ఘకాల వ్యాధులకు మంచి చికిత్స అందిస్తూ పేదల మన్ననలు పొందుతున్న శైలగిరి హాస్పిటల్ వారు. ఈ సందర్భంగా శైలగిరి హాస్పటల్ డైరెక్టర్ యాదగిరి మాట్లాడుతూ చుట్టూ పక్కల నుండే కాకుండా పక్క మండలలు తుర్కపల్లి,రాజపేట్ నుండి సైతం ప్రజలు వచ్చి న్యూరో సేవలు పొందుతున్నారని పేర్కొన్నారు. పేద ప్రజలకు మా హాస్పిటల్‌లో తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ప్రజలు ఎవరికైనా తలనొప్పి, మైగ్రేన్, పక్షవాతం, పిట్స్ లాంటి సమస్యలు ఉంటే ప్రతి శనివారం డాక్టర్ రమేష్ ఎంబిబిఎస్ ఎండి న్యూరో ఫిజీషియన్ అందుబాటు లో ఉంటారని ప్రజలు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించిన చేర్యాల సిఐ శ్రీను



చేర్యాల ప్రజాజ్యోతి :

మహిళా దినోత్సవం సందర్భంగా చేర్యాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రొబిషనర్ ఎస్ఐ సమత, సిబ్బంది మంజుల, కవిత లను శాలువాతో ఘనంగా సన్మానించి చిరు కానుకలు అందజేసి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరేందర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్బంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సన్మానం

ముషీరాబాద్, మార్చి 08 (ప్రజా జ్యోతి) :

మహిళలు స్వయం సమృద్ధి సాధించడం వల్ల సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెరుగుతాయని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఏపీ అడ్మిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వమన్ రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యం లో శనివారం ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు ఎ.సృజన గౌడ్, రేసు వైష్ణవి, తహసీన్ సభ లను లను జస్టిస్ వామాన్ రావు ఘనంగా సన్మానించారు. అమెరికా చికాగో రాష్ట్రానికి చెందిన సంస్థ సుబేదర్ అమీర్ అలీ ఖాన్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఫరూక్ అలీ ఖాన్, విద్యావేత్త ఇట్టా ఉదయశ్రీ, యాస్మిన్ కౌసర్, డా.ధనంజయ్ హైకోర్టు న్యాయవాది, విద్యావేత్త డా.రవితేజ పాల్గొని ప్రసంగించారు.

# ఘనంగా మహిళ దినోత్సవం సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి మార్చ్ 8

మహిళా దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం బిహెచ్ఎల్ టౌన్షిప్ హెచ్ఐజి కాలనీలో దుర్గాబాయి దేశ్ ముఖ మహిళా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవం ప్రోగ్రాంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి గోదావరి గారు మాట్లాడు తూ ఎక్కడ స్త్రీలు పూజించబడుతారో అక్కడ దేవతలు వసి స్తారు అన్న భారతీయ సనాతన ధర్మ వారసులంగా, ఆదిపరాశక్తి అవతారాలైన అమృతాన్ని పంచే మాతృమూర్తులైన స్త్రీ మూర్తులను ఈ ఒక్క రోజే కాకుండా, ప్రతి నిత్యం ఆమెను గౌరవిస్తూ, ఆమె మాటకు విలువనిస్తూ, కుటుంబాన్ని ముందుకు నడిపే ఆమె సూచనలను సలహాలను పాటిస్తూ, మనం ముందుకు పోవాలని కోరుకుంటూ ప్రతి పనిలో భాగమై సహకారమందిస్తున్న మాతృమూర్తులందరికీ అంత ర్జాతీయ మహిళా




దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు దాక్షాయిని గారు మరియు కమిటీ సభ్యులు బిజెపి నాయకులు కృష్ణమూర్తిగారు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్న కాకతీయ పాఠశాల మహిళా మణులు

- మహిళ ఈ సృష్టికి మూలం మహిళలు లేనిది జననం లేదు
- ఈ భూమి మీద అన్య దేవతలను పూజించాలంటే అది మహిళ వల్లనే అవుతుంది

గద్వాల (ప్రజా జ్యోతి)

గద్వాల జిల్లా కేంద్రంలో కాకతీయ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో నృత్యాలతో కేక్ కటింగ్‌లతో ఎంతో ఆహ్లాద భరితంగా పండుగ వాతావరణంతో మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. మహిళలు అన్ని రంగాల్లో వారి ప్రాధాన్యతను చూపిస్తున్నారు ఇదే విధంగా ప్రతి ఒక్క మహిళ అన్నింటిలో రాణించాలి అని పాఠశాల డైరెక్టర్ సువర్ణ జోషి మరియు ప్రియాంక మహిళమనులకు సందేశాన్ని ఇవ్వడం జరిగింది,ఈ క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సీమ జేమ్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ప్రతి ఒక్క మహిళలో తనకంటూ నిగుడు




క్రితమైనసృజనాత్మకతను వెలికి తీసేలా తమ ఉనికిని చాటుకొనేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు నేటి మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పాఠశాల మహిళలు హర్షం వ్యక్తం చేశారు ఆటలలో గెలిచిన మహిళలకు పాఠశాల డైరెక్టర్లు సువర్ణ జోషి మరియు ప్రియాంక కురువ బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.

# సమానత్వ సాధనే ఉమెన్స్ డే లక్ష్యం

- సమ సమాజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

అలంపూర్, మార్చి 08(ప్రజా జ్యోతి) :



సమాజంలో మహిళల సమానత్వ సాధనే అంతర్జాతీయ మహిళా దినోత్సవ లక్ష్యమని సమసమాజ సేవా ట్రస్టు సభ్యులు తెలిరు. అలంపూర్ పట్టణంలోని హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం సమసమాజ సేవా ట్రస్టు కోశాధికారి ఏమెలమ్మా అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజ సేవకు అంకితమై వివిధ రంగాలలో పనిచేస్తున్న పదిమంది మహిళలను గౌరవిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే సత్కారాలు సన్మానాలకే పాలకులు పరిమితం చేశారని, ఆనాటి పోరాట స్ఫూర్తి మహిళలలో రాకుండా కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మహిళల సమానత్వం కోసం సాగిన పోరాటమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని అన్నారు. 1910 మార్చి 8న జర్మనీ దేశానికి చెందిన వీరనారి క్లారా జెట్కిన్ నాయకత్వన 130 దేశాల నుండి 15 వేల మంది మహిళలను న్యూయార్క్ లో సమావేశపరిచారని, నాటినుండి నేటి వరకు మహిళా హక్కుల సాధన కొరకు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్న మహిళల సమస్యలు పరిష్కారం చేయడంలో పాలకులు చొరవ చూపడం లేదని అన్నారు. ఆనాడు పారిశ్రామిక విప్లవంలో కంపెనీలు కారా?నాలు పరిశ్రమల్లో మహిళా కార్మికులతో వెట్టి చాకిరి చేయించారని గుర్తు చేశారు. మహిళలకు ఓటు హక్కు కల్పించాలని పనిగంటలు తగ్గించాలని పని ప్రదేశంలో భద్రత ఉండాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మహిళల ప్రత్యేక సమస్యలను గుర్తించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రపంచవ్యాప్తంగా మహిళలు పోరాటం చేశారని తెలిపారు. మహిళల పోరాటాన్ని గుర్తించి ఆనాటి రష్యా, చైనా ప్రభుత్వాలు మహిళల సమస్యలు పరిష్కారం చేశారని గుర్తు చేశారు. 1975 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి మహిళా పోరాటాలను గుర్తించి 1975 మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. నేటి సమాజంలో మహిళలపై హత్యలు అత్యాచారాలు లైంగిక దాడులు 250 శాతం పెరిగాయని వాటిని అరికట్టాలని కోరారు. మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. ఆనాటి పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన పాటలు మహిళలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, సమ సమాజ సేవా ట్రస్టు ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి ఈమెలమ్మ, సభ్యులు వెంకటరామయ్య సెట్టి, రమేష్, మద్దిలేటి, రాజు, నరసింహ, సయ్యద్ బేగం, మాబు సాబ్, ఆశన్న భరత్ జయన్న భారతి రూపప్రియ, మాధవి, లక్ష్మీకాంతమ్మ, విజయమ్మ, పద్మ, రంగా మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి అమృతం "అంబలి" షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

- ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో అంబలి కేంద్రం
- కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం అంబలి సౌకర్యం ఏర్పాటు



నందిగామ, మార్చ్ 08(ప్రజాజ్యోతి):

అంబలి పేదోడి అమృతమని అంబలి వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా నేతలు మాజీ జెడ్పిటిసి విశాల, మాజీ ఎంపీపీ ప్రియాంక గౌడ్, అదేవిధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయ, నాగమణి తదితరులతో కలిసి ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా నాయకురాలతో కలిసి అంబలి కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ సమాజంలో కడుపునిండా అన్నం పెట్టే వారు మహిళలని అమ్మ అక్క ఎవరైనా సరే కడుపు చూస్తారని ఆకలిని తీర్చుతారని అన్నారు. ఇప్పుడంటే అన్నం తింటున్నాం కానీ చిన్నప్పుడు రాగులు, జొన్నలు, కొర్రలు తినేవాళ్ళని అవి ఆరోగ్యానికి ఎంతో మంచివని పోషక పదార్ధాలున్నాయని అవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయని పోషకాహార నిపుణులు ఇప్పుడు చెబుతుంటే మళ్ళీ చిరు ధాన్యాలవైపు దృష్టి సారించాం అన్నారు. రాగుల తో చేసిన అంబలి తాగడం వలన ఎన్నో ప్రయోజనాలున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంబలి ఒక దివ్య ఔషధమని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ప్రతిరోజు ఎంతో మంది ప్రజలు తమ పనుల నిమిత్తం ఇక్కడికి వస్తుంటారని వారు ఎవరు ఆకలి దప్పికలకు గురికాకుండా తనవంతుగా అంబలి కేంద్రాన్ని క్యాంపు కార్యాలయంలో ఈ వేసవి కాలం మొత్తం సేవలు అందిస్తామని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాలు విశాల శ్రావణ్ రెడ్డి, ప్రియాంక శివశంకర్ గౌడ్‌లకు మహిళా దినోత్సవ సందర్భంగా వారికి అంబలి గ్లాసులను అందజేశారు.

# స్త్రీలేనిది సమాజం లేదు స్త్రీయే సమాజానికి మూలం

- స్త్రీలను తల్లిగా చెల్లిగా గౌరవించడం మన బాధ్యత
- నాని మహిళా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ వేదవతి వారి బృందాన్ని సన్మానం
- షాద్ నగర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల జగన్. దర్శన్.లింగారం సురేష్ గౌడ్




నందిగామ, మార్చ్ 08(ప్రజాజ్యోతి):

మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తూరులో నాని మహిళా స్వచ్ఛంద సంస్థ కార్యాలయానికి వెళ్లిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల జగన్ వారితో వీరితోపాటు గూడూరు మాజీ ఎంపీటీసీ దర్శన్ లింగారం సురేష్ గౌడ్ వెళ్లి మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శాల్వలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ ఈ సమాజంలో మానవ జాతికే మూలం స్త్రీ అని గుర్తు చేశారు స్త్రీ అంటే ఒక తల్లి చెల్లితో సమానంగా గౌరవించాలని తెలిపారు స్త్రీలను ఇంటికి పరిమితం కాకుండా సమాజానికి గుర్తించటం చేసే బాధ్యత మన పైన ఉందని గుర్తు చేశారు స్త్రీలు అన్ని రంగాలలో రాణించాలని గుర్తు చేస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కానిస్టేబుల్ యాదగిరి పద్మజ స్వరూప యస్మ ఉమారాణి షహజాది వేగం సబిత మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆహ్మదిపూర్ గ్రామంలో ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష

- 2గంటల పాటు రామనామ స్మరణ చేయించి
- వడ్లను ఓలిపించిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు
- మా గ్రామానికి తలంబ్రాలు రావడం ఆనందంగా ఉందన్న భక్తులు



రాయపోల్ మార్చి 8 ప్రజా జ్యోతి

శ్రీరామనవమికి భద్రాచల సీతారాముల కల్యానానికి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్పానికి గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ. అందులో భాగంగా శనివారం ఆహ్మదిపూర్ గ్రామంలో భక్తులు పెద్ద ఎత్తున రామాలయంకు చేరుకొని గోటితో వడ్లను ఓలిచారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు 2గంటల పాటు రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి అందరికీ జెలియజేశారు. భక్తులందరు వడ్లను ఓలిచి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ మెదటి సారిగా మా గ్రామానికి గోటి తలంబ్రాలు రావడం మాకు చాలా ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దక్షత సమితి ఆధ్వర్యంలో 'ఉమెన్స్ డే'




ముషీరాబాద్, మార్చి 08 (ప్రజా జ్యోతి) :

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నగరంలోని మహిళా దక్షత సమితి విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించినట్లు సంస్థల అధ్యక్షురాలు డా.సరోజ్ బజాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా విద్య ద్వారా మహిళల సాధికారతకు అంకితమైన మహిళా దక్షత సమితి దీర్ఘకాలిక కృషిని వివరించారు. అనాథలు, ఒంటరి తల్లిదండ్రుల కుమార్తెలు, దినసరి కూలీల పిల్లలతో సహా వెనుకబడిన నేపథ్యాలకు చెందిన బాలికలకు అవకాశాలను అందించడానికి సంస్థ నిబద్ధతను తెలిపారు. వేలాది మంది యువతులకు విద్య, హాస్టల్ సౌకర్యాలు, పోషణ వాతావరణాన్ని కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉషా గోపాలరత్నం, సుధా దేవ్ జీ వర్మ, వివిధ రంగాల్లోని మహిళా ప్రముఖులు పాల్గొన్నారు.

## సరస్వతి స్కూల్ ని సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని




అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మర్చి 08:

అలంపూర్ నియోజకవర్గ ఎర్రవల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్‌ను సందర్శించిన గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని మొదటగా పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ నందినీ కేని శాలువా బొకేతో స్వాగతం పలికారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా అధ్యాపక బృందానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఏప్రభుత్వ ఉద్యోగంలో అయినా ప్రైవేటు ఉద్యోగస్తుల్లో పురుషులు మాత్రమే అధికంగా ఉండే వాళ్ళు కానీ ఈనాడు అన్ని రంగాల్లో మహిళలే ముందున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. మహిళా ఉపాధ్యాయురాలను చూస్తూ ఉంటే చాలా ఆనందం అనిపిస్తోంది మీరు వేసే అడుగు మీరు చూపే దారి విద్యార్థులకు సూచన విధంగా ఉంటుందని ఎట్టి పరిస్థితుల్లో కూడా వృధా కాదని నేను భావిస్తున్నాను అని అన్నారు.మరియొకసారి మహిళ సోదరీ మణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ నందిని కేని, మరియు పాఠశాల మహిళ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలే సృష్టికి మూలం ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్, మార్చ్ 8 ప్రజా జ్యోతి**

మహిళలే సృష్టికి మూలమని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.రాజేశ్ రెడ్డి అన్నారు. శనివారం జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య ప్రభుత్వ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలకు కృషి చేస్తుందని మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాలలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే దంపతులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,మహిళలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతాప్ రెడ్డి లే ఔట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్ మార్చి 8 (ప్రజా జ్యోతి )**

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు ప్రతాప్ రెడ్డి లే ఔట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకల్లో కాలనీ ప్రెసిడెంట్ యాస శోభారెడ్డి పాల్గొని కేక్‌కట్ చేసి కాలనీ మహిళలకు మరియు ప్రపంచ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీలోని మహిళలు మహిళా నాయకురాళ్లు మరియు నాయకులు కాలనీ వాసులు హాజరై అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## కాంగ్రెస్ యువజన ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం ఘనంగా

**గద్వాల (ప్రజా జ్యోతి) మార్చి 08:**



గద్వాల జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుల దు ఆర్. తిరుమలేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించినట ువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సరితా తిరుపతయ్య పాల్గొనడం జరిగింది. మొదటగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిజ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమంప్రారంభించడం జరిగింది. సరితా తిరుపతయ్య ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారని ఆత్మగౌరవంతో హక్కుల కోసం పోరాడుతూ ముందుకు సాగాలని మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నప్పటికీ ఇంకా వివక్షకు గురవుతూనే ఉన్నారని సరిత తెలియజేస్తూ ముఖ్యంగా ఫోర్త్ గ్రేడ్ ఎంప్లాయిస్‌గా పిలువబడుతున్నటువంటి మున్సిపల్ వర్కర్స్ అందరూ ప్రతిరోజు వేకువజామున లేచి వారి కుటుంబాలను సైతం వదిలి రోడ్లపైకి వచ్చి తమ ఆరోగ్యం సైతం లెక్కచేయకుండా అందరి ఆరోగ్యమే మహాభాగ్యం అని వీరవనితలుగా శ్రమిస్తున్న మహిళ కార్మికులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ కూడా ఆరోగ్యవంతంగా ఉండాలని వారిని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు గద్వాల్ మండల జిల్లా అధ్యక్షులు అలంపూర్ మండలల అధ్యక్షులు వైయస్ ప్రెసిడెంట్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నైస్ పేరుతో నకిలి జ్యూస్! వాహనాన్ని పట్టుకున్న జిల్లా టాస్కోర్స్ పోలీసులు

**-వివరాలు వెల్లడించిన ఎస్సై రమేష్**

**తాండూరు మార్చి 8 ప్రజా జ్యోతి :**



కర్ణాటక రాష్ట్రం బీదర్ కు చెందిన సయ్యద్ తన్వీర్ అనే వ్యక్తి ద్వారా తాండూర్ లో విక్రయించేందుకు నైస్ పేరుతో తయారుచేసిన నకిలీ జ్యూస్ ప్యాకెట్లను తరలిస్తున్నట్లు గుర్తించిన జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్, ప్రత్యేక బృందంతో తనిఖీచేస క్రమంలో అనుమానితంగా వెళుతున్న అశోక్ లేలాండ్ (మిని) వాహనం ను తనిఖీ చేయగా అందులో స్మాల్ సైజ్ లో ఉన్నటువంటి నైస్ జ్యూస్ ప్యాకెట్లను పరిశీలించిన టాస్కర్స్ పోలీసులకు జ్యూస్ ప్యాకెట పై ఎలాంటి గుర్తింపు అడ్రస్ కానీ తయారు అయిన తేదీ విక్రయించే కాలపరిమితి వంటివి ముద్రించి లేకపోవడంతో అనుమానం వచ్చిన టాస్క్ పర్స్ పోలీసులు వాహనాన్ని పట్టుకొని పట్టణ పోలీసులకు అప్పగించారు . ఈ సందర్భంగా పట్టణ ఎస్సై రమేష్ మాట్లాడుతూ జిల్లా టాస్కోర్స్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ నేతృత్వంలో తాండూర్ లో వాహనాన్ని తనిఖీ చేయగా నైస్ పేరుపై ఉన్న నకిలీ జ్యూస్ (లిక్విడ్) ప్యాకెట్లను తరలిస్తున్నట్లు గమనించి వాటిని సీజ్ చేయడం జరిగిందని చెప్పారు. అందులోని తెల్లటి రంగు కల్గిన 67 బస్తాల వరకు చిన్న చిన్న సైజులో నైస్ జ్యూస్ ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. అట్టి జ్యూస్ షాంపుల్స్ ను ఫుడ్ సేఫ్టీ అధికారులకు పరిశీలించేందుకు పంపిస్తామని చెప్పారు. ఇట్టి జ్యూస్ తయారీదారు కర్ణాటక రాష్ట్రం బీదర్ కు చెందిన సయ్యద్ తన్వీర్ అనే వ్యక్తి ద్వారా అదే రాష్ట్రానికి చెందిన సాజిత్ అనే డ్రైవర్ కేఏ 32 డి 5660 గల అశోక్ లేలాండ్ (మిని) వాహనములో సుమారు 67 బస్తాలలో నకిలీ జ్యూస్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. వాహనంతో పాటు డ్రైవర్ సాజిద్ ను అదుపులోకి తీసుకొన్నామని చెప్పారు.జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## రోడ్డు పనుల్లో పురోగతి త్వరగా పూర్తయితే ప్రయాణికుల ఇబ్బందులు దూరం

**అందోలు మార్చ్08 (ప్రజాజ్యోతి):**



మండలంలోని జాతీయ రహదారి 161 నుండి కన్సాన్ పల్లి మీదుగా పలు గ్రామాలను కలుపుతూ ఉన్న రోడ్డు రెండు కిలోమీటర్ల మేర నిర్మించుటకు అనుమతులు లభించగా అందుకు సంబంధించిన పనులు చురుకుగా జరుగుతున్నాయి. 50శాతం పైగా పాడై గుంతల మయంగా మారిన రోడ్డును తూతూ మంత్రంగా కాకుండా పూర్తిస్థాయిలో రోడ్డు మొత్తం చదును చేసి, కొత్త రోడ్డును నిర్మిస్తున్నారు. ఆ కారణంగా పనులు కాస్త నెమ్మదిగా కొనసాగుతున్నా పనులు పూర్తయితే కన్సాన్ పల్లి, కెరూర్ బిజిలీపూర్, బుద్దాయిపల్లి గ్రామాలను జాతీయ రహదారితో అనుసంధానించడమే కాకుండా సమీప పట్టణానికి కలుపుతుంది. రోడ్డు పనులు పూర్తయితే ప్రయాణికుల ఇబ్బందులు దూరమై రాకపోకలు మెరుగుపడతాయి.

**ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న రోడ్డు పనులకు మోక్షం**

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలోని చాలా రోడ్లకు అనుమతి లభించినా ఆ ప్రభుత్వం పెట్టిన కొర్రీలకు కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రాకపోవడంతో నియోజకవర్గంలోని రోడ్లు గుంతల మయంగా మారి నరకప్రాయంగా ఉన్న రోడ్లపై ప్రజలు ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగించేవారు. నియోజకవర్గ రవాణా వ్యవస్థ రూపురేఖలు మార్చాలనే సంకల్పంతో మంత్రి మోదర అవసరమైన రోడ్ల నిర్మాణాలకు అనుమతులు ఇప్పించారు. దీంతో నియోజకవర్గంలోని మండలాలను పట్టణాలను కలుపుతూ గ్రామాల నుండి ఉన్న రోడ్లను బాగు చేస్తున్నారు. గుంతలు పూడ్చి మమ అనిపించకుండా రోడ్డును పూర్తిగా చదును చేసి కొత్తగా నిర్మిస్తున్నారు. ఈ పనులు పూర్తయితే నియోజకవర్గంలోని రవాణా వ్యవస్థకు మరో 20 ఏళ్లు డోకా ఉండదు. ఎంతోకాలంగా నియోజకవర్గం పరిధిలో పెండింగ్లో ఉన్న రోడ్డు పనులు పూర్తవుతుండడంతో ప్రయాణ ఇబ్బందులు, ప్రయాణ సమయం తగ్గుతాయని వాహనదారులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## లోక్ అదాల ద్వారా సత్వర న్యాయం రాజీ మార్గమే రాజ మార్గం

**-లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు**

నాగర్ కర్నూల్, మార్చ్ 8 ప్రజా జ్యోతి

లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం అందుతుందని లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశారానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నాగర్కర్నూల్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టుతో పాటు కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట్ కోర్టులలో లోక్ అదాలకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి రాజేష్ బాబు మాట్లాడుతూ కక్షిదారులందరూ జాతీయ లోక్ అదాలకు సద్వినియోగం చేసుకోవాలని రాజీ మార్గమే రాజమార్గమని రాజీకుదురుచుకోవడం వల్ల ఇరు వర్గాలు సంతోషంగా ఉంటారని,కక్షలు కార్పణ్యాలు లేకుండా సుఖ సంతోషాలతో జీవనం సాగించవచ్చని అన్నారు. అనంతరం లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జి.సబిత మాట్లాడుతూ లోక్ అదాలత్ అనేది కక్షిదారులకు గొప్ప అవకాశమని, సంవత్సరాల పాటు కోర్టుల చుట్టూ తిరగకుండా త్వరితగతిన కేసులు పరిష్కరించు కునే సౌలభ్యం దొరికిందని ఈ అవకాశన్ని కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకొని వారి కేసులను వివాదరహితంగా రాజీ కుదుర్చు కోవాలన్నారు. శనివారం నిర్వహించిన లోక్ అదాలత్లో 33,582 కేసులు పరిష్కరిం చబడ్డాయని, కంపెన్సేషన్ ఫీజు 66, 18,763 వసూలు చేయ బడిందని కోర్ట్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జడ్జిలు శ్రీనిధి, పర్వత్ రెడ్డి బార్ కార్యదర్శి, న్యాయ వాదులు, కోర్ట్ ఉద్యోగులు,కక్షిదారులు పాల్గొన్నారు.




## మండల లీగల్ సర్వీసు అధ్వర్యంలో మహిళ దినోత్సవం..

**- మహిళలకు ఉద్యోగులకు శాలువాలతో సన్మానించిన జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప**

పరిగి, మార్చి 08 (ప్రజాజ్యోతి):

పరిగి కోర్టులో మండల లీగల్ సర్వీస్ అధారిటీ ఆద్వర్యంలో మహిళ దిశత్సవాన్ని పరిగి ఆశ వర్కర్లు, అంగన్వాడీ మహిళలలతో కలిసి కోర్టులోని మహిళ ఉద్యోగుల ఆద్వర్యంలో కేక్కట్ చేసి ఘనంగా జరుపుతున్నరు. మహిళలు. అన్ని రంగాలలో ముందు ఉన్నారని అన్నారు. మహిళలను గౌరవియాలని, మహిళల పై జరగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప మహిళలకు ఉద్యోగులకు శాలువాలతో సన్మానించారు. అనంతరం నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించి కొన్ని కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంతో పరిగి బార్ అసోసియేషన్



అద్యక్షలు శ్రీనివాస్ యాదవ్ ఏజిపి బాలముకుందం, డియస్పి శ్రీనివాస్, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ సంతోష్ కుమార్, ఆనందరెడ్డి, వెంకట్ రాములు, గౌస్ పాష, విజయ్కుమార్, రాము యాదవ్ ఇబ్రాహీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే బి అంబేడ్కర్ దారే మహిళలకు విముక్తి దారి. డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

రాయపోల్ మార్చి 8 ప్రజా జ్యోతి

స్త్రీ జాతికి సాధికారత అందాలంటే ఆమేలో మానిసక విప్లవం తో పాటు పూలేబి అంబేడ్కర్ మార్గంలో ప్రయాణించటం ద్వారానే స్త్రీ జాతికి విముక్తి లభిస్తుందని శనివారం గజ్వేల్ మండల పరిదిలో డిబిఎఫ్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, ఓబిసి శ్రామీక మహిళలపై కుల వివక్షత, అణచివేత అత్యాచారాలు, శ్రమ దొపిడిలను ప్రతికటిద్దామనే సదస్సు నందు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం, లింగ సమానత్వం కోసం వాదిస్తూనే మహిళలు సాధించిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను గుర్తించే ప్రపంచ దినోత్సవమన్నారు. ఇది పురోగతిని జరుపుకోవడానికి, కొనసాగుతున్న సవాళ్ల పై అవగాహన పెంచడానికి మరియు మరింత సమ్మిళిత ప్రపంచం వైపు చర్యను నడిపించడానికి ఉపయోగ ఓపడుతదన్నారు. లింగ సమానత్వం కొసం, పక్షపాత దొరణి, మూస దొరణి లకు వ్యతిరేకంగా కొట్లాడం కొసం, మహిళల హక్కుల



కొసం ఐక్యరాజ్యసమితి సైతం మహిళ దినోత్సవాన్ని గుర్తించడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మహిళ దినోత్సవాన్ని జరుపుకుంటున్నమన్నారు. మహిళ పై అత్యాచారాలకు వ్యతిరేకంగా,దాడులను ప్రతిఘటించడానికి పౌరసమాజం ముందుకు వచ్చి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,మహిళలు బాలవ్వ, లక్ష్మీ, సుజాత, దుర్గవ్వ, లచ్చవ్వ,భూమవ్వ తో పాటు శ్రీకాంత్,చంద్రయ్య పాల్గొన్నారు.

## పాస్టరమ్మలకు ఉత్తమ అవార్డుల ప్రధానోత్సవం టియుసిపిఏ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

యాచారం, మార్చి 08 (ప్రజాజ్యోతి):




తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యాచారం మండలంతోపాటు నియోజకవర్గంలో ఎంపిక చేయబడిన ఉత్తమ పాస్టరమ్మలకు నారాయణగూడ బాప్టిస్ట్ చర్చిలో మహిళా దినోత్సవం సందర్భంగా టియుసిపిఏ నిర్వాహకులు పాస్టరమ్మలను ఘనంగా సన్మానించి అవార్డులను ప్రధానోత్సవం చేశారు. అవార్డులను పొందిన వారిలో రెంటల నిర్మల పాస్టరమ్మ, సమాజ సేవకురాలు, దయామని ఆశీర్వాదం మంచాల మండలం, ముచ్చర్ల భారతమ్మ, ముచ్చర్ల ఎలీషాబెత్ క్రిస్టఫర్, యాచారం మండలం ఇతర పాస్టరమ్మలు ఉన్నారు. నియోజకవర్గ క్రిస్టియన్ అసోసియేషన్ క్రిస్టియన్ కోఆర్డినేటర్లు వారికి అభినందనలు తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చి 08 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మంది పాల్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భ ంగా గ్రామంలోని మహిళలందరూ కబడ్డీ ఆటలు, బతుకమ్మ పాటలు పాడుతూ గ్రామంలోని మహిళలందరూ కలిసి గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూపను శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప మాట్లాడుతూ మహిళలను కూడా విద్యలో,ఆర్థికంగా,రాజకీయంగానే కాకుండా అన్నింటిలలో సమానత్వాన్ని పాటిస్తూ మహిళలు కూడా అన్నింటిలో ముందుండే విధంగా చూడాలని అంటూ గ్రామ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్లు, మహిళా సంఘాల సభ్యులు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## లోక్ అదాలత్ లో 92 మందుబాబులకు జరిమానా: ఎస్సై వెంకట్ రెడ్డి



సిర్గాపూర్ మార్చి 08 (ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో, పరిధిలో గత కొన్ని రోజుల నుండి వివిధ కూడలిలో వాహనాల తనిఖీ చేస్తుండగా డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికిన మొత్తం 92 మందికి లక్ష ఐదు వేలు (1,05,000/-) రూపాయలను జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ జడ్జి శ్రీధర్ మందని జరిమానా విధించారాని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపి రెండోవ సారి పట్టుబడితే మూడు సంవత్సరాలు జైలు శిక్ష, జరిమానా విధించడం. వాహన చోదకులు (వాహన దారులు) తప్పనిసరిగా దృవ పత్రాలు లైసెన్సు, ఇన్సూరెన్స్ తప్పకుండ కలిగి ఉండాలి లేకుంటే అట్టి వాహనాన్ని సీజ్ చేసి జైలుకు పంపిస్తామని ఎస్సై వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

# మట్టిని తరలిస్తున్న టీ పర్ల పట్టివేత

కేశంపేట మార్చి 8 ( ప్రజాజ్యోతి)



రాత్రి వేళలో మట్టిని తరలిస్తున్న టీ పర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు కేశం పేట మండల పరిధిలోని మంగల్ గూడెం గ్రామ శివారులో శనివారం ఉదయం నాలుగుగంటల ప్రాంతంలో మట్టిని ప్రభుత్వ అనుమతులు లేకుండా వేరే ప్రాంతాలకు అక్రమంగా తరలి స్తూరన్న మూడు టీ పర్లను అదుపు లోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు ఇట్టి విషయము పై టీపర్ల యజమానుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరహరి తెలిపారు ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి త్రవ్వకాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ప్రతి మహిళకు గౌరవం దక్కిన రోజే నిజమైన మహిళా దినోత్సవం



అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 08 (ప్రజాజ్యోతి)

మహిళా దినోత్సవం రోజు మాత్రమే మహిళల గొప్పతనం గురించి మాట్లాడడం కాదని ప్రతి మహిళను నిత్యం గౌరవిస్తూ వారి త్యాగాలను శ్రమను గుర్తిస్తూ సమాజంలో మహిళలకు సముచిత స్థానం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని

# సమాజ భారాన్ని మోయగలిగే శక్తి మహిళలకు మాత్రమే ఉంది

**– సినీ నటుడు రాజేంద్రప్రసాద్**




కూకట్ పల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి) :

సమాజ భారాన్ని మోయగలిగే శక్తి ఒక మహిళలకు మాత్రమే ఉందని సినీ నటుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, కే పి హెచ్ బి డివిజన్ తెదేపా సీనియర్ నాయకులు అట్లూరి దీపక్ ఆధ్వర్యంలో ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-1లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీహీరో గద్దే రాజేంద్ర ప్రసాద్, మాజీ కార్పొరేటర్ దండమూడి సామ్రాజ్యం ముఖ్య అతిథులుగా హాజరై పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేణు బొల్లేపల్లి, రాజ్ కుమార్, కుమారి సాయి, అట్లూరి ధరణి, చెరుకూరి రవి, కాకర్ల గోపికృష్ణ, మోహిత్ బాల, గౌతమ్ నల్లమోతు తదితరులు పాల్గొన్నారు.

# కన్న తల్లిని బండరాయితో కొట్టి చంపిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలింపు

**–తొగుట సీఐ షేక్ లతీఫ్**

రాయపోల్ /దౌల్తాబాద్ మార్చి 8 ప్రజా జ్యోతి



కన్నతల్లిని బండరాయితో కొట్టి చంపిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కి పంపడం జరిగిందని తొగుట సిఐ షేక్ లతీఫ్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ 06 గురువారం ఉదయం 10:00 గంటలకు నిందితులు ముగ్గురు కలిసి మెదక్ జిల్లా శంకరంపేట మండలం కోర్విపెల్లి గ్రామానికి చెందిన మృతురాలు సింగమొల్ల లక్ష్మి( 49) ఆమెను కొన్ని రోజుల నుండి కుటుంబంలో జరుగుతున్న గొడవల విషయంలో చంపాలని నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారమే గురువారం ఉదయం 10:00 గంటలకు బండరాయితో తలపై కొట్టగా బలమైన రక్త గాయాలు కాగా వెంటనే గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అదే రోజు సాయంత్రం 6:00 గంటలకు లక్ష్మీ మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు విచారణ చేపట్టగా మెదక్ జిల్లా శంకరంపేట మండలం కోర్విపెల్లి గ్రామానికి చెందిన మృతురాలి కొడుకు కోడలు సింగమొల్ల స్వామి- సింగమొల్ల మౌనిక అలాగే సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన చామంతి బాలమణి ముగ్గురు నిందితులు కలిసి లక్ష్మిని బండరాయితో దాడి చేసి హత్య చేశారు. ఈ ముగ్గురు నిందితులను విచారించగా ఒక సంవత్సరం క్రితం నిందితుడు స్వామికి కూతురు పుట్టింది. కూతురు పుట్టిన మూడు రోజులకు స్వామి తండ్రి మరణించినందున అప్పటి నుండి వారి సంసారంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ గొడవలు మనసులో పెట్టుకుని పై ముగ్గురు నిందితులు కలసి లక్ష్మిని బండరాయితో కొట్టి హత్య చేయడం జరిగిందని ఒప్పుకోవడం జరిగిందన్నారు. ముగ్గురు నిందితులు నేరం ఒప్పుకున్నందున, నేరస్తులు నేరం చేయడానికి ఉపయోగించిన బండరాయి, మోటార్ సైకిల్ రెండు సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ముగ్గురి నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని తొగుట సిఐ లతీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

శేరిలింగంపల్లి, మార్చ్ 08 (ప్రజాజ్యోతి):



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి మండలంలోని జంట సర్కిళ్ళ పరిధిలో ఉన్న 40 కాలనీలలో క్రీడా పోటీలు నిర్వహించి విజేతలైన స్త్రీ మూర్తులకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఈ రోజు మధ్యాహ్నం తారానగర్ లో ఉన్న విద్యానికేతన్ మోడల్ హైస్కూల్ లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎం.వి.ఆర్ గ్రూప్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలోని ఆచార్య దేవారెడ్డి విజయ లక్ష్మి, ఎం.వి.ఆర్ గ్రూప్ ఛైర్మన్ మూల వేంకటేష్ గౌడ్ చేశారు. మొదటగా వేంకటేష్ గౌడ్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు తమ బాధ్యతలతో కుటుంబ గౌరవాన్ని కాపాడుకుంటూ, బయట సమాజంలో తమ విధులను సమాజ శ్రేయస్సుకై నిర్వహిస్తూ జాతి సంస్కృతులను నిలబెడుతున్నారు అంటూ మహిళా సమూహాన్ని కొనియాడారు. ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మి ప్రసంగిస్తూ దేశఆర్థికస్థితిని సురక్షితంగా కాపాడుతున్న స్త్రీసమాజాన్ని ప్రభుత్వం గుర్తించి అన్ని రంగాల్లో స్త్రీలను ప్రోత్సహిస్తుందని, స్త్రీలుకూడా ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో చొచ్చుకుపోతూ తమదైన తెలివితేటలతో బాధ్యతలను నెరవేరుస్తూ ఆర్థికరంగంలోనూ, సామాజిక, సాంస్కృతిక రంగాలలోనూ అభివృద్ధికి పాటుపడుతున్నారని మహిళాశక్తిని ప్రశంసించారు. ఈ సంవత్సరం యునెస్కోవారు పంపిన సందేశం ప్రకారం ఇప్పటి వరకు స్త్రీలకు కొన్ని నిబంధనలతో కూడిన హక్కులు ఉండేవి. కానీ నేటి మహిళా దినోత్సవం నుండి తారతమ్యాలులేని సమానత్వ హక్కులు స్త్రీలు అందుకోవాలని పిలుపునిచ్చింది. మన పనులను మనమే చేసుకుంటూ పోవడం అలవరుచుకుంటే తప్పక మన హక్కులు మనం కాపాడుకోగలమన్న భావన పెంపొందించుకుని మెలగాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జంట సర్కిళ్ళ పరిధిలోని మహిళా నాయకురాళ్ళకు 85 మందికి ఉత్తమ మహిళా పురస్కారాలతో సాంప్రదాయబద్దంగా, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి విజయజ్యోతి, మేకల విజయలక్ష్మి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులువాణి సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, జనార్ధన్, విజయలక్ష్మి, సుశీల, జి.వి.రావు, శివరామకృష్ణ, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న పాఠశాల యాజమాన్యం కృషి అభినందనీయం

**– శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్**

కూకట్ పల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి) :



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన పలు నమూనాలను పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞానశాస్త్ర ప్రాజెక్ట్ ఫలితాలను నివేదిక, ప్రదర్శన బోర్డు, నమూనాల రూపంలో ప్రదర్శించే ఒక పోటీతత్వాన్ని ప్రదర్శిస్తుందని, ఇలాంటి ప్రదర్శన విద్యార్థులు సంవత్సరమంతా చేసిన పనిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించే ఒక వేదికగా నిలుస్తుందని, ఇది విద్యార్థులలో ప్రేరణ, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకునే పరిపుష్టిగా ఉంటుందని అన్నారు. విద్యార్థులు తాము చేసిన పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరుగుతుందని, అనేక నమూనాల ప్రదర్శనను చూచిన విద్యార్థులకు తాముకూడ ఇలాంటి ప్రదర్శనలో భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుందని, సందర్శించిన వారికి విజ్ఞానశాస్త్రం ఏమిచేయగలదో అర్థమవుతుందని అన్నారు. విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు గ్రేడ్ పాఠశాలల, ఉన్నత పాఠశాలల లోని విద్యార్థులు విజ్ఞాన, లేదా సాంకేతిక కార్యకలాపాలలో పాల్గొనేలా చేస్తాయని, అనేక నమూనాల ప్రదర్శనను చూసిన విద్యార్థులకు తాముకూడ ఇలాంటి ప్రదర్శనలో భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్ ముదిరాజ్, శివ, రెహ్మాన్, సౌందర్య రాజన్, పాఠశాల అధ్యాపకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు భూదేవికి ఉన్నంత సహనం ఉంటుంది

**– బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**

**కూకట్ పల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి) :**

మహిళలకు భూదావికి ఉన్నంత సహనం ఉంటుందని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ లో 1స్ట్ ఫేజ్, దీన్ దయాల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ముందు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎన్వైకే సభ్యులు కుమార్ యాదవ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కాలనీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎత్తరి రమేష్, కుమారచారి, పారిశుద్ధ మహిళా కార్మికులు, ఆరోగ్య సిబ్బంది, కమిటీ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి, మహిళలకు సన్మానం చేసి మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముందుగా మహిళా లోకానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు. పారిశుద్ధ కార్మికులు అర్ధరాత్రి నుండే వీధుల్లో తిరుగుతూ రోడ్లన్నీశుభ్రం చేసి పరిసరాలను అందంగా తయారు చేయడానికి చేసే త్యాగాలు గొప్పవని అన్నారు. అలాగే ఆరోగ్య సిబ్బంది గల్లి గల్లి తిరుగుతూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తారని అన్నారు. మహిళలకు భూదేవికి ఉన్నంత సహనం ఉంటుందని అందుకే కుటుంబ భారం మరియు సమాజ



భారాన్ని మోయగలిగే శక్తి మహిళలకు ఉంటుందని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత మహిళలు అన్ని రంగాల్లో పురోగతిని సాధిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి లక్ష్మి, సంస్కృతిక కార్యదర్శి హేమలత, రఘు, సునీల్ గౌడ్, శంకర్, శాస్త్రి, ఆరోగ్య సెంటర్ ఇంచార్జ్ లు శశికళ, గుణవతి, ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే రాష్ట్ర అభివృద్ధికి అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నాయి

**– కేసీఆర్ బిజేపి లో కలిసిపోవడం ఖాయం, అధికారం అనేది నీకు కల్ల**

**– కేంద్ర ప్రభుత్వ పథకాలను అడ్డుకున్నా కిషన్ రెడ్డి, బయపడ్డాడు కాబట్టే అఖిలపక్ష సమావేశానికి డుమ్మా కొట్టాడు**

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి) :**

బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే రాష్ట్ర అభివృద్ధికి అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజా ప్రభుత్వం పై బిజెపి బీఆర్ఎస్ కేసీఆర్, హరీష్ రావు మాట్లాడ్తున్న వ్యాఖ్యలపై టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రజామిత్తారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అమలు చేస్తున్నారు. ఒక్క సంవత్సరంలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అన్నారు. రానున్న మరో ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. బీసీలకు 42 శాతం చట్టబద్ధత కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి కృషిచేస్తుంది. ప్రజలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ బిజెపికి లొంగిపోయిందని, భవిషత్తు లో కూడా తెలంగాణలో కాంగ్రెస్ దే రాజకీయం. పార్టీ క్యాడర్లో ఆత్మస్థైర్యం నింపడానికి వీక్ స్టేట్మెంట్లు చేస్తుండు కేసీఆర్. ప్రతిపక్ష నాయకుడిగా మీ పాత్ర లేదు. కాంగ్రెస్ పార్టీ చట్టాలను, న్యాయాలను గౌరవిస్తుంది. రేవంత్ రెడ్డి ని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ మల్లగుల్లాలు పడుతుందన్నారు. పార్టీ క్యాడర్లో ఆత్మస్థైర్యం నింపడానికి వీక్ స్టేట్మెంట్లు చేస్తుండు కేసీఆర్. ప్రతిపక్ష నాయకుడిగా మీ పాత్ర లేదు. కాంగ్రెస్ పార్టీ చట్టాలను, న్యాయాలను గౌరవిస్తుందన్నారు. బీఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలు పట్టించుకోరు, నాలుగేళ్ల తర్వాత కూడా కేసీఆర్ బయటకి వచ్చే పరిస్థితి లేదు, కేసీఆర్ కుటుంబంలోని నలుగురు వాళ్ళ కోసం మాత్రమే పోరాడుతున్నారు. బీఆర్ఎస్ కు తెలంగాణ లో భవిషత్తు ఉంటదనుకోవడం భ్రమ. బిజెపి బీఆర్ఎస్ వేరు అంటే ఎవరు నమ్మరు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే వేరువేరుగా చూడటం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం తర్వాత బీజేపీ నేతల మాటలు హాస్యాస్పదం. బీజేపీ ఓట్ల కోసం ఎన్నికల కోసం





పోరాడుతోంది. ప్రజల కోసం బీజేపీ ఎప్పుడు పోరాటం చేయదన్నారు. ఉప ఎన్నికలు వస్తే సత్తా చటుతాం అనే బీఆర్ఎస్ మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక్క చోట కూడా ఎందుకు పోటీ చేయలేదు అంటే బీజేపీ, బీఆర్ఎస్ రహస్య ఒప్పందం సూచికగా దీన్ని చూడాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పై పోరాటం చేసి బీజేపీ కి ఓట్లు వేయించింది. కేసీఆర్ బిజెపి లో వాలిపోవడం ఖాయం మళ్ళీ గెలిచేదే లేదు. రేవంత్ రెడ్డి ని ఎదుర్కోవడం కేసీఆర్ వలన కాదన్నారు. బీజేపీ తో రాజకీయ ఒప్పందమే మిమ్మల్ని ముంచింది భవిషత్తులో ముంచబోతుంది అన్నారు. మీ వల్ల రాష్ట్రానికి రూపాయి ఉపయోగం లేదు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరు పనికిరాని మంత్రులు, దిగజారుడు రాజకీయాలు చేస్తున్న మిమ్ముల్ని ఎవ్వరూ నమ్మరు, కేసీఆర్ ను మైమరిపించేలా కిషన్ రెడ్డి మాట్లాడుతున్నాడు, బండి సంజయ్ కేంద్ర మంత్రి నా లేక మూర?పు మనిషా అర్థం కావట్లేదని, ముస్లిం ల మీద విషం చిమ్మితే హిందుత్వం బలపడుతదని బండి సంజయ్ అనుకుంటుండు, తెలంగాణ ప్రజల్ని వంచించిన మిమ్ముల్ని అక్కున చేర్చుకుంటారనేది కల్ల. భవిష్యత్ లో కాంగ్రెస్ సిద్ధాంతపరమైన పోటీ చేసి బీజేపీ నీ భూస్థాపితం చేయడం ఖాయమని అన్నారు. బీజేపీ అంటే భారతీయ జగడాల పార్టీగా మారిందని, మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తెలంగాణ కు ఇచ్చిందేంటి? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏం చేసిందో చర్చకు సిద్ధం, ఈ విషయాలపై ఎక్కడికైనా బహిరంగ చర్చకీ సిద్ధం, బిజెపి నాయకులు సిద్ధమా, కేంద్ర మంత్రులకు చేతనైతే రాష్ట్రానికి నిధులు తీసుకురండి, అంతే కానీ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి అడ్డుపడకండి.

# రైతులకు నీళ్లువ్వండి ఎండిన పంటలను పరిశీలించిన మాజీమంత్రి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి

**చేర్యాల ప్రజాజ్యోతి :**

తపాస్ పల్లి రిజర్వాయర్లలోకి నీటిని వెంటనే విడుదల చేసి రైతంగాన్ని ఆదుకోవాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి నిమ్మ రాజారెడ్డి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. శనివారం మండలంలోని ఆకునూరు గ్రామంలోనీ ఎండిన వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ పంట పొలాలకు నీరు లేక రైతులు వారి పంట పొలాలు ఎండిపోతూ ఇబ్బందులు పడుతూన్నారు. ఇప్పటికైనా రైతుల పట్టించుకుని తపాస్ పల్లి రిజర్వాయర్లలోకి నీటిని విడుదల చేసి రైతంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని నిఖిల్ రెడ్డి వేడుకున్నారు.

# 'హర్ హెల్త్ హర్ వాయిస్' క్యాంపెన్ ప్రారంభించిన ఫెర్నాండెజ్ ఫౌండేషన్



**ముషీరాబాద్, మార్చి 08 (ప్రజా జ్యోతి) :**

యుక్త వయసు నుంచి తల్లి అయ్యే వరకు ప్రతీ మహిళ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్పర్సన్, ఎండీ డాక్టర్ ఎవీటా ఫెర్నాండెజ్ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'హర్ హెల్త్ హర్ వాయిస్' క్యాంపెన్ ప్రారంభించినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్లోబల్ థీమ్ కింద 'ఫర్ ఆల్ వుమెన్ అండ్ గర్ల్స్' మరింత మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఎంచుకుందని అన్నారు. మొత్తం ఎనిమిది వీడియోల ద్వారా క్లిష్టమైన ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. దీనితో పాటు ఈ వారం మొత్తం పేషెంట్ ఫ్రెండ్లీ ఆఫర్స్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. యువతులు, మహిళల ఆరోగ్యాన్ని ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నట్లు చెప్పారు. ప్రతీ మహిళకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతాం అన్నారు. మహిళా దినోత్సవ ప్రత్యేక డిస్కౌంట్స్, కుపన్స్ అందిస్తున్నామని చెప్పారు.

# అబ్దుల్లాపూర్ మెట్టు పీఎస్ లో మహిళా దినోత్సవ వేడుకలు



**అబ్దుల్లాపూర్మెట్ మార్చి08 (ప్రజా జ్యోతి)**

అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి మహిళా సిబ్బందికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మహిళల గొప్పతనం గురించి ఆయన మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవించ బడతారు అక్కడ దేవతలు పూజలు అందు కుంటారని, నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, సమాజంలో మహిళలకు సముచిత స్థానం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కరుణాకర్ రెడ్డి, భాద్య నాయక్, మాధవరావు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే



ఈరోజు తాజుదక్కన్ హోటల్లో బంజారా హిల్స్ ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే 2025 సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలో వివిధ స్థాయిలో వారు చేస్తున్న సేవలను గుర్తించి మహిళా మణుల కు అవార్డులను బహుకరించారు ఈ కార్యక్రమంలో మన్నేబోయిన దుర్గా మాధవి యాదవ్ గారిని మహిళా పురస్కార్ 2025 బహు కరించిన పురస్కార గ్రహీతలు ఎంబి. దుర్గా మాధవి యాదవ్ మరియు ఎం రేణుక యాదవ్. డాక్టర్ జి ప్రణీత. గౌరవనీయులు ప్రిన్స్ రన్ అఫ్ యార్ ఖాన్ నిజం వారసులు. సినిమా హీరో గౌరవ సుమన్ గారు. పూనం సినిమా హీరోయిన్. పవన్ కుమార్. లక్ష్మి. శ్యామలకృష్ణమరాజు. తదితరులు పాల్గొన్నారు మహిళలు ప్రపంచం లోనే గొప్ప మేధస్సు కలిగిన వారని కొనియాడారు.

## మహిళలు గౌరవింపబడిన చోట దేవతలు పూజలు అందుకుంటారు



అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 08(ప్రజా జ్యోతి)

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మహా గాయత్రి కాలనీలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదగాలనేది మహిళా దినోత్సవం సందర్భంగా కేక్‌కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పురుషులతో సమానం ప్రతి పనిలో మనం అంటూ వారు ఈ రోజు ఈ వేడుకల ద్వారా తెలియజేశారు. రాజ్యాంగం ప్రకారం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తోటి అన్ని రంగాల్లో నేను కూడా సాధించగలుగుతామని ఈ మహిళా దినోత్సవం సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురా లు శ్రీదేవి, రేష్మా రెడ్డి, కాలనీ అధ్యక్షుడు దేవ్ సింగ్, చుక్కా రెడ్డి, లింగం,వేణుగోపాల్ రెడ్డి, భగవంతు,మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

చేర్యాల ప్రజాజ్యోతి :



పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా పట్టణ ఆర్య వైశ్య మహాసభ వారి సౌజన్యం తో చేర్యాల పట్టణ మహిళా సంఘం ఆధ్వర్యం లో వైశ్య భవన్‌లో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ మహిళా విభాగపు అధ్యక్షురాలు తోట పద్మ కార్యదర్శి భాషా శోభారాణి కోశాధికారి బుస్సా మాధవి మహిళలు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మహిళా దినోత్సవ సందర్భంగా కోటి మంది మహిళలకు లబ్ధి చెందే పథకాలు
- నేడు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- మహిళలు అనుకుంటే సాధించనిది ఏదీ లేదు
- మహిళలను గౌరవించాలన్న సదుద్దేశంతో ఉచితంగా చీరల పంపిణీ
- మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు
- కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి) :



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎస్ఎస్ఆర్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సదుద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళల పేరున ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ, 500 రూపాయలకే గ్యాస్ లాంటి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మహిళల హక్కుల కోసం 1908 సంవత్సరం మార్చి 8వ తేదీన అమెరికా దేశంలో మహిళలు తమకు ఉద్యోగాలలో సమాన అవకాశాలు, వేతనలు కావాలనీ డిమాండ్ చేస్తూ చేపట్టిన భారీ నిరసన ఉద్యమం చేపట్టారు. ఈ చారిత్రక నేపథ్యాన్ని పురస్కరించు కొని ప్రతి సంవత్సరం యావత్ ప్రపంచం మార్చి 8 తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారు. సమాన అవకాశాలు, స్వేచ్ఛ అందించగలిగితే మహిళలు పురుషులకు మిన్నగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారు. ఆకాశంలో సగమైన మహిళ ఆత్మగౌరవం కోసం, అభ్యున్నతి కోసం ప్రతీ ఒక్కరు పని చేయడమే నిజమైన నాగరికతగా భావించాలని స్పష్టం చేశారు. గృహిణిగా, శ్రమజీవిగా, ఉద్యోగిగా, ప్రజాప్రతినిధిగా, అన్ని రంగాల్లోనూ ప్రతిభావంతంగా పని చేస్తున్నా ఆమెకు తగిన గుర్తింపు రావడం లేదు. ఇప్పటికీ సమాన పనికి సమాన వేతనం దక్కడం లేదు. ప్రజాప్రతినిధులుగా స్థానం సంపాదించినా భర్తల చేతిలో కీలుబొమ్మలుగానే ఉన్నారు. మహిళల సమానత్వం ప్రచార ఆర్భాటాలకే తప్ప ఆచరణలో కానరావడం లేదు. నేటికీ మహిళగానూ, శ్రామిక మహిళగానూ, పౌరురాలిగానూ దోపిడీకి గురౌతూనే ఉంది. ఇన్ని సమస్యలున్నా కొందరు విజయం వైపు దూసుకెళ్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, తూము మనోజ్ కుమార్, తూము వినయ్ కుమార్ ఓబీసీ సెల్ చైర్మన్, అక్బర్ బాయ్, మస్తాన్ రెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు రేష్మ, స్వరూప గౌడ్, స్వరూప ముదిరాజ్, కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, ఇది నాయుడు, శ్రీకాంత్ గుప్తా, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..

# ఐ లవ్ లింగోజిగూడ లోగో ఆవిష్కరణ

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



లింగోజిగూడా డివిజన్ పరిధిలోని ప్రియదర్శిని పార్క్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "ఐ లవ్ లింగోజిగూడా" లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ ఆవిష్కరించడం జరిగింది సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో3 అక్టోబర్ 2023 నాగోల్ చౌరస్తా వద్ద వద్ద "ఐ లవ్ నాగోల్" లోగో కాన్సెప్ట్ కు మద్దతుగా ప్రజల అభిప్రాయన్ని ఫేసు బుక్ ద్వారా సెకరించడం జరిగింది. వారి అభిప్రాయం మేరకు నాగోల్‌లో అప్పట్లో ఏర్పాటు చేయడం జరిగింది.దానికి మంచి స్పందన రావడంతో అదే ప్రేరణతో ఈరోజు లింగోజిగూడ ప్రియదర్శిని పార్క్ వద్ద "ఐ లవ్ లింగోజిగూడా" లోగోను ఆవిష్కరించడం జరిగింది అన్నారు స్థానిక కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ మాట్లాడుతూ లింగోజిగూడ బ్రిడ్జి త్వరలో నిర్మిస్తామని అన్నారు కార్పొరేటర్‌గా గెలిచిన నాటినుండి ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సిసి రోడ్లు డ్రైనేజీలు పార్కులు ప్రభుత్వ కార్యాలయాలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకి చేపడుతున్నామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ కాలనీవాసులు ధర్పల్లి రాజశేఖర్‌కి ఘన సన్మాన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా వారందరికీ ధన్య వాదాలు తెలియజేశారు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఈ సంద ర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వివిధ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది

## అన్ని రంగాల్లో మహిళలు ముందంజ మూడో వార్డు కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డి

సిద్దిపేట ప్రజాజ్యోతి :



మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని మహిళలు ఏ రంగంలోనైనా రాణించగలుగుతున్నారని అందువలన ఆడపిల్లలను ప్రోత్సహించాలని పట్టణ మూడో వార్డు కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డి పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు వార్డు పరిధిలోని టెలికం నగర్ లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా టెలికం నగర్ అసోసియేషన్ పరిధిలోని మహిళలతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించగా, ఇదే తీరుగా ప్రతి ఏడు మహిళా దినోత్సవం జరుపుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. పైలట్లుగా, క్రికెటర్లుగా దేశానికే వన్నె తెస్తున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఆడపిల్లలు అంటే చులకన అవసరం లేదని ఆడపిల్లలు నేడు విద్య, వైద్యం, క్రీడా, అంతరిక్షం దేనిలో కూడా తీసిపోకుండా రాణిస్తున్నారు .ఈ సందర్భంగా అసోసియేషన్ పరిధిలోని మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టెలికం నగర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారెడ్డి ప్రతినిధులు వేణుగోపాల్ రెడ్డి,పప్పుల కరుణాకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి,భూపాల్, బాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదు

**– మహిళల సమానత్వం ప్రచార ఆర్భాటాలకే తప్ప ఆచరణలోకి రావడం లేదు**

**– కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, మార్చి 08 (ప్రజా జ్యోతి)**

మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ తిరుమలహిల్స్ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొని మహిళలందరికీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుమల హిల్స్ కాలనీ రోడ్లు, కాలనీ మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరించాలని కాలనీ వారు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తిరుమల హిల్స్ కాలనీ అధ్యక్షులు గంగుల అంజలి యాదవ్, రాఘవ, సాంబశివ రావు, రాజు, అశోక్, మౌనిక,



ప్రసన్న, స్వాతి, సంధ్య, శ్రీదేవి, రోహిణి, మహాదేవపురం కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, రామ్ చందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, అజయ్, గఫ్ఫార్, చాంద్, శ్రీనివాస్, చారీ, మహేష్ పాల్గొన్నారు.

# రాళ్ళబండి వెంకటేశం ఆశయ సాధన కోసం యువత ఉద్యమించాలి

**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల కొమురవెల్లి మద్దూరు దూల్మిట్ట మండలాలలో అన్ని గ్రామాలలో సిఐటియు జెండా ఎగరవేయడానికి అన్ని గ్రామాలలో హమాలి రంగ కార్మికులను ఏకతాటిపైకి తీసుకువచ్చి కార్మికుల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి రాళ్ల బండి వెంకటేశం అని ఆయన స్ఫూర్తితో సిఐటియు సంఘాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ రాళ్ల బండి వెంకటేశం పదవ వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడుతూ చేర్యాల పట్టణంతోపాటు అనేక గ్రామాలలో సిఐటియు సంఘాన్ని ఏర్పాటు చేసి అమాలిరంగ కార్మికుల రేట్ల విషయంలో యాజమాన్యంతో కొట్లాడి రేట్లు పెంచిన ఘనత వెంకటేశం కే దక్కుతుందని ఆయన లేని లోటు ఈరోజు తీర్చలేదని కార్మిక వర్గానికే కాకుండా సిపిఎం పార్టీ కే తీరంలోటని ఆయన అన్నారు కామ్రేడ్ రాళ్ళబండి వెంకటేశం కుటుంబం అంతా కూడా తను చూపిన మార్గంలోనే ప్రజా సమస్యల పరిష్కారమే కోసం నిరంతరం సిపిఎం లోని కొనసాగుతూ ఎన్ని ఇబ్బందులు వచ్చిన వాటిని అధిగమిస్తూనే నిక్కచ్చిగా ప్రజల కోసం వారి కుటుంబం పార్టీ కోసం పని చేస్తుందని ఆయన అన్నారు నేటి యువత కూడా బూర్జువా పార్టీల కోసం కాకుండా నిక్కచ్చిగా ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సిపిఎం వైపు నిలబడాలని అప్పుడు మాత్రమే గ్రామాల



లో ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని సిపిఎం తరపున ప్రశ్నించే గొంతుకలుగా నిలబడాలని ఆయన నేటి యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగర వెంకట మావో, వెంకటేశం గారి కుమారులు సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, శాఖా కార్యదర్శి రాళ్ల బండి భాస్కర్, నాయకులు రాళ్ల బడి చందు, చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు పోలోజు శ్రీహరి, శాఖా కార్యదర్శులు ఇప్పకాయల శోభ, బోయిని మల్లేశం, ముత్యాల ప్రభాకర్, మీరు గోజు సత్యనారాయణ, ఎర్రబోను అశోక్ మంచాల నారాయణ గుప్త బొంగుని భాస్కర్, దొనకాల కనక లక్ష్మి, కే కనకమ్మ, ఎండి నూర్ బి, కొంగర శ్రీధర్, ఎం ప్రవీణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది







**– మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి ఎమ్మెల్యే వంశీకృష్ణ**

**నాగర్ కర్నూల్ మార్చ్ 8( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా సిబిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై, ప్రసంగించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ మహిళలకు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఆర్థిక స్వలంబన కొరకు, పరిపుష్టి సాధించాలని దానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఎన్ని సమస్యలు వచ్చినా ముందుండి పోరాడే తత్వాన్ని అలవర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మున్సిపల్ కౌన్సిలర్లు శిశు సంక్షేమ శాఖ అధికారులు మహిళా సంఘాల సభ్యులు మహిళా అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## న్యాయ సేవాధికార సంస్థ ఫర్నిచర్ కు టెండర్ల ఆహ్వానం

**–జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు**

**నాగర్ కర్నూల్, మార్చ్ 8 ప్రజా జ్యోతి**

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నాగర్ కర్నూల్కు కావలసిన ఫర్నిచర్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాలకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.టెండర్ వేయ దానికి ఆసక్తి కలవారు డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ నోటిఫికేషన్ ను 12-3-2025 వరకు పంపించాలని తెలిపారు. కావలసిన పరికరాలు కంప్యూటర్లు 2,హెచ్పి లేజర్ జెడ్ ప్రింటర్స్ 3,వెబ్ కెమెరా 1,యూపీఎస్ 1,కె.వి 2, ప్రింటర్ కేటరేజ్ 10,ఫోటో కాపీయర్ మిషిన్ 1,ఆఫీస్ టేబుల్స్ 4,ఫైబర్ చైర్స్ 50,బీరువాలు 2,ఎయిర్ కూలర్ ఒకటి,వాటర్ డిస్పెన్సర్ 1 ఉన్నట్లు తెలిపారు.

## ఎంబి చర్చిలో ఘనంగా మహిళా దినోత్సవం



**నాగర్ కర్నూల్, మార్చ్ 8 ప్రజా జ్యోతి**

మహిళా దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని ఎంబి చర్చిలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలోని మహిళలకు బైబిల్ పోటీలను ,ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.చర్చి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు సుమారు 70 మంది మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా ఆస్పత్రిలో మహిళా దినోత్సవ వేడుకలు

**నాగర్ కర్నూల్, మార్చ్ 8 ప్రజా జ్యోతి**





నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో తెలంగాణ నర్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ సిబ్బందిని శాలువాలలు, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి వార్తకు స్పందన బీటి రోడ్డు పనులు పూర్తి

**నాగర్ కర్నూల్, మారుతి 8 ప్రజా జ్యోతి**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం నుండి వయా నాగనూరు మీదుగా కోడేరు-కొల్లాపూర్,రేవల్లి- వనపర్తి వెళ్లే ప్రధాన రోడ్డులో గత రెండు సంవత్సరాలుగా కల్వర్ట్ వద్ద బీటీ రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండడంతో ఫిబ్రవరి 23-2025 "ప్రజా జ్యోతి" దినపత్రికలో పనుల్లో జాప్యం- ప్రయాణికులకు శాపం వార్త రావడంతో ఆర్ అండ్ బి అధికారులు,కాంట్రాక్టర్ స్పందించి కల్వర్టు వద్ద పెండింగ్లో ఉన్న బీటీ రోడ్డు పనులను రెండు రోజుల క్రితం పూర్తి చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి, మార్చ్8 (ప్రజా జ్యోతి):

కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల మా గ్రామానికి చెందిన జంగారెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షులు కంకల శ్రీశైలం కమిటీ సభ్యులు కలిసి 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలు పోసే ప్రతి ప్రొడ్యూసర్‌కు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ చైర్మన్లు తలసాని కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, శశి రెడ్డి, వైస్ చైర్మన్ రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, డైరెక్టర్లు మల్లారెడ్డి, ఆవ రామచంద్రయ్య, యాదగిరి, ఆవ రవి, కంకల జంగయ్య, వెంకటయ్య, జక్కుల జంగయ్య, అమృత, జగన్మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి, యాదగిరిరెడ్డి, నాయకులు ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**-సన్మానించి మెమొంటోను బహుకరించిన ప్రధానో పాధ్యాయుడు వినోద్**




తాండూర్ మార్చి 8 ప్రజా జ్యోతి :

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూర్ మండలం కొత్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉపాధ్యాయులు శారదా, శ్వేతా, వజ్రమాల, అలాగే స్థానిక అంగన్వాడీ టీచర్ కృష్ణ వేణితో పాటు మధ్యాహ్నం భోజన తయారీ కార్మికులు మంజుల, స్కావెంజర్ మొగులమ్మలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు(పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు) జొన్నల వినోద్ మాట్లాడుతూ మహిళలందరినీ గౌరవిం చినప్పుడే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గౌరవించిన వారిమి అవుతామని చెప్పారు. కేవలం మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రభుత్వ అనుబంధ సంస్థలు వ్యాపార సంస్థలలో కూడా అనేకమంది మహిళలు విధులు నిర్వహి స్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. కుటుంబ భారంతో పాటు సమాజంలోని అనేక రంగాలలో రాణిస్తూ ముందుంటున్నారన్నారు. అంతేకాకుండా గ్రామస్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు పరిపాలన పరమైన బాధ్యతలు కూడా మహిళలు చేపట్టారు అనేది గుర్తుంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సొరంగంలో జరిగిన సంఘటన జాతీయ విపత్తు లాంటిది






**- సొరంగం లో చిక్కుకున్న కార్మికులను రక్షించడానికి, సహాయక చర్యలు**

**- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

నాగర్ కర్నూల్ మార్చ్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

గత నెల 22వ తేదీన సొరంగంలో జరిగిన సంఘటన జాతీయ విపత్తు లాంటిదని సొరంగంలో చిక్కుకున్న ప్రాణాలను కాపాడడానికి అత్యుత్తమ సాంకేతికతను ఉపయోగించుకుంటున్నామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం అచంపేట శాసన సభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణతో కలిసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దోమల పెంట ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ను సందర్శించి వివిధ రంగాల నుంచి పనిచేస్తున్న రెస్క్యూ బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులను గుర్తించేందుకు ఇప్పటివరకు జరిగిన పురోభివృద్ధి పై రెస్క్యూ ఆపరేషన్‌ను పర్యవేక్షణ చేస్తున్న రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్మీ కమాండెంట్ పరిక్షిత్ మెహ్రా మంత్రికి వివరించారు. ఎన్.జి.ఆర్. ఐ. , జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా, క్యాడవర్ డాగ్ బృందం, ర్యాట్ మైనర్స్, రోబోటిక్ రంగాల నిపుణులతో చర్చించి సహాయక చర్యలు వేగంగా జరగకపోవడానికి గల కారణాలు, అడ్డంకులు, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యలపై సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివరిస్తూ. సహాయక చర్యల్లో అవాంతరాలను అధిగమిస్తూ వేగంగా సహాయక చర్యలు కొనసాగుతాయని,సొరంగం లోపల సరిగ్గా ఆక్సిజన్ స్థాయి లేకపోవడం, నీరు అధికంగా ఊరటం, టి.బి.యం యొక్క దృఢమైన లోహ శకలాలు రాళ్లు, మట్టితో కూరుకుపోయి ఇబ్బందులు ఉన్నప్పటికీ సహాయక చర్యలు కొనసాగించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. రెస్క్యూ ఆపరేషన్‌లో పనిచేసే కార్మికులు, అధికారులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. త్వరగా కార్మికులను గుర్తిం చేందుకు ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగించు కోవాలని సూచించారు. ఎంత నిధులు ఖర్చు అయిన సరే ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉన్నారు. టి.బి.యం శకలాలు రాళ్లు, మట్టి, నీళ్లలో కూరుకుపోయి ఉండటంతో రెస్క్యూ చేసే సిబ్బందికి సైతం ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున అన్వి రోబోటిక్ నిపుణులతో సహాయక చర్యలు చేపట్టేందుకు 4 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. రోబోలను వెంటనే రంగంలోకి దింపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలో అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న అధికారులు, నిపుణులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. తాను తిరిగి 11వ తేదీన ఇక్కడికి వస్తానని..రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ఇక్కడికి రావడమా లేదా హైదరాబాద్‌లోనే ఎస్ ఎల్ బి సి రెస్క్యూ ఆపరేషన్ లో పనిచేస్తున్న ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. సమీక్ష సమావేశంలో స్థానిక శాసన సభ్యులు డా.వంశీకృష్ణా, రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ డోగ్రా రెజిమెంట్ కమాండెన్ట్ పరిక్షిత్ మెహ్రా, మిలటరీ ఇంజనీర్ వికాస్ సింగ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. కమాండెన్ట్ ప్రసన్న కుమార్, ఎస్.డి.ఆర్.ఎఫ్ కమాండెట్ ప్రభాకర్, సింగరేణి, రైల్వే, ఎన్.జి.ఆర్. ఐ, హైడ్రా తదితర రంగాల ఉన్నతాధికారు

# రహదారుల నిర్మాణానికి రూ 16.30 కోట్ల నిధులు



**-కోటబాస్పల్లి, మల్కాపూర్ రోడ్డును పరిశీలించిన అధికారులు**

**-మాట తప్పుని నాయకుడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్రంపల్లి రాందాస్**

తాండూర్ మార్చి 8 ప్రజా జ్యోతి :

తాండూరు మండలం లోని రహదారుల నిర్మాణానికి సి ఆర్ ఆర్ గ్రాంట్ ద్వారా రూ 16.30 కోట్ల నిధులు ప్రభుత్వం ద్వారా విడుదల చేశారని పంచాయతీరాజ్ శాఖ అధికారులు వెల్లడించారు. తాండూరు మండలం కోట బాస్ పల్లి నుండి మల్కాపూర్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేరకు నిర్మించే రోడ్డు పనులను తాండూర్ సబ్ డివిజనల్ పంచాయతీ రాజ్ శాఖ ఈ సత్యనారాయణ రెడ్డి, డీఈ నాగ భూషణం, ఎఈ నందిని రెడ్డి, సంబంధిత కాంట్రాక్టర్ ఈశ్వర్ రెడ్డి లు పరిశీ లించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్రంపల్లి రాందాస్ మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అని గుర్తు చేశారు. రోడ్డు నిర్మాణం పనులు వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన తీసుకు వచ్చేందుకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిముందుంటారని పేర్కొన్నారు. తాండూరు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు కార్యకర్తలు ప్రజలు రుణపడి ఉంటామని చెప్పారు.



## మహిళలను గౌరవించాలి డిఎస్పీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

తాండూర్ మార్చి 8 ప్రజాజ్యోతి :

మహిళలను గౌరవించి సమాజంలో రాణించేందుకు అందరి సహకారం ఉండాలని తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తాండూరు డిఎస్పి కార్యాలయంలో మహిళ పోలీసు ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం అనే నానుడి మాటలను మరిపించేలా అన్ని రంగాలలో రాణిస్తున్నారని చెప్పారు. ఉద్యోగ రంగాలతో పాటు వ్యక్తిగత వ్యాపారులలో కూడా మహిళలే ముందున్నారని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజే కాకుండా ప్రతిరోజు మహిళలు




గౌరవించబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నగేష్, ఎస్సై లు రమేష్, గిరి, శంకర్, పలువురు పోలీసులు ఉన్నారు.

## నాసిరకంగా సిసి రోడ్ల నిర్మాణం అధికారుల పర్యవేక్షణ లేకుండానే పనులు

### – నేలపైన ప్లాస్టిక్ కవర్ వేయకుండానే నిర్మాణం!

తాండూర్ మార్చ్ 8 ప్రజాజ్యోతి:

గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై పర్యవేక్షణ లోపించిందనేది స్పష్టంగా కనిపిస్తుంది. తాండూరు మండలం చిట్టి ఘణాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులలో నాణ్యత లోపించి నాసిరకంగా నిర్మిస్తున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ద్వారా విడుదలైన ఐదు లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. సిసి రోడ్డు నిర్మాణం కంటే ముందు నేల పై పాలిథిన్ కవర్ వేయాలనే నిబంధనలు పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నేలపైన వేసే పాలిథిన్ కవర్ వేయకుండానే నిర్మాణం పనులు చేపడుతున్నారు. గ్రామాలలో ఇలా నాసిరకంగా సిసి రోడ్లు నిర్మించడం మూలంగా కొన్నాళ్లకే పగుళ్లు వచ్చి రోడ్లు అధ్వాన్నంగా మారుతున్నాయి. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వడంతో తేరుకున్న కాంట్రాక్టర్ సిసి రోడ్డు నిర్మాణం కంటే ముందు నేల పై వేసే పాలిథిన్ కవర్ వేసేందుకు



హడావుడి చేశారు. నాసిరకంగా పనులు చేస్తే సహించేది లేదు పంచాయతీరాజ్ శాఖ డిఇ నాగభూషణం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన అభివృద్ధి పనులను నాసిరకంగా చేస్తే సహించేది లేదని కాంట్రాక్టర్లను పంచాయతీరాజ్ శాఖ డీఈ నాగభూషణం హెచ్చరించారు. తాండూరు మండలం చిట్టిఘణాపూర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పనులలో నాణ్యత లోపించిందనే దాని పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### – మహిళా పోలీసులకు ఘనంగా సన్మానించిన ఎస్ఐ పిశంకర్

బషీరాబాద్ మార్చి08 ప్రజా జ్యోతి

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంలో బషీరాబాద్ పిఎస్‌లో విధులు నిర్వహిస్తూన్నా మహిళా హెడ్ కానిస్టేబుల్ నర్సమ్మ, స్వప్న, మమతలకు ఎస్ఐపి శంకర్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి సాంప్రదాయంగా మహిళా కానిస్టేబుల్‌కు చీరలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ స్త్రీ లేనిది సమాజం లేదు స్త్రీఏ సమాజానికి మూలం, స్త్రీలను తల్లిగా చెల్లిగా గౌరవించడం మన సాంప్రదాయమని అన్నారు. మహిళ అంతర్జాతీయ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్ మాట్లాడుతూ మాకు ఇంత ఘనంగా సన్మానించినందుకు ఎస్ఐ సార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ




కార్యక్రమంలో కానిస్టేబుల్ రాఘవులు, నర్సింలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పఠనంతో యువకుల్లో చైతన్యం

కొడంగల్ మార్చ్ 08 ప్రజా జ్యోతి న్యూస్ :



వికారాబాద్ జిల్లా కొడంగల్ హిందూ వాహిని ఆధ్వర్యంలో గత 76వ శనివారం ముందు హిందూ వాహిని ఆధ్వర్యంలో యువకులు ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పట్టణం చేయాలని సంకల్పించారు. అదే సంకల్పంతో నేటికీ 76 శనివారాలు హనుమాన్ చాలీసా పఠనం కొనసాగిస్తుండడం గమనార్హం . 76వ శనివారం పఠనం అనంతరం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం హిందు వాహిని సభ్యులు మాట్లాడుతూ గత కొంతకాలంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో కొడంగల్ పురపాలిక పరిధిలోని సిద్ధనంపులో ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పఠనం సావించాలని సంకల్పించడంతో నేడు కోడంగల్ మండలం తో పాటు కోడంగల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామ గ్రామాన వెలసిన ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పఠనం చేస్తుండడం గర్వకారణమని, అందున యువకులు పాల్గొన్న ఉండడం చాలా సంతోషదాయకమని , హిందూ పండుగలతో పాటు , సత్సంగం ,వినాయక చవితి , భవాని నవరాత్రులు, తదితర పండుగ వేదికలను హిందూ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రాబోయే తరాలవారికి మార్గదర్శకులుగా ఉండాలని హిందూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థని కాపాడే విధంగా మసలుకోవాలని అది యువకుల చేతులలో నే ఉందని ప్రతి ఒక్క హిందువు హనుమాన్ చాలీసా పఠనం చేయాలని మీకున్న 24 గంటలలో కనీసం ఒక 10 నిమిషాలు దైవచింతన , దైవనామస్మరణ కు కేటాయించి మానసిక ప్రశాంతత , మానసిక శక్తిని నింపుకునే ప్రయత్నం చేస్తారని మనసారా కోరుకుంటూ ఎంతో శక్తివంతమైన హనుమాన్ చాలీసా పారాయణంలో ముఖ్యంగా యువత పాల్గొనాలని కోరుకుంటున్నామని హిందూ వాహిని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సూరారం రాకేష్, లోంటే భాను ప్రకాష్ , గంటి సర్వేశ్ , ఓం ప్రకాష్, నిఖిల్ కుమార్, బాకారం శేఖర్ , రవికుమార్ , విక్రమ్ కుమార్ , తదితరులు. పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగి మాదిగి శ్రీనివాస్ గుండెపోటుతో వృత్తి



మోమిన్ పేట్ మార్చి 8 ప్రజా జ్యోతి

మోమిన్పేట్ మండల్‌లో దుర్గం చెరువు గ్రామానికి చెందిన మాదిగి శ్రీనివాస్ గుండెపోటుతో రాత్రి రెండు గంటల 30 నిమిషాలకు చనిపోవడం జరిగింది అప్పులు కట్టాలని తన కులాన్ని అమ్ముకోవడం జరిగింది కొన్న వారు మూడు సంవత్సరాల అయినప్పటికీ కూడా డబ్బులు ఇవ్వకపోవడం వలన అప్పుల టెన్షన్తో తో రాత్రి రెండు గంటల 30 నిమిషాలకు గుండెపోటు తో మృతి చెందాడు ఆయనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె అమ్ముకున్న భూమి డబ్బులు ఇవ్వకపోవడం వలన శ్రీనివాస్ కు గుండెపోటు వచ్చిందని గ్రామస్తులు చెప్పడం జరిగింది.

## షాట్ సర్క్యూట్‌తో కాలిపోయిన ఇల్లు.







మోమిన్ పేట్ మార్చి8(ప్రజా జ్యోతి)

షాట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయిన ఘటన మోమిన్‌పేట్ మండల కేంద్రంలో గల చంద్రయాన్ పల్లి గ్రామానికి చెందిన బషీర్ తండ్రి అమర్‌సాబ్ వారి ఇల్లు షాట్ సర్క్యూట్‌తో కాలి పోవడం జరిగిందని అన్నారు అగ్ని ప్రమాదానికి గురి అయిన మొత్తం ఆస్తి విలువ 490000 ఉంటుందని సదాశివ పేట అగ్ని మాపక సిబ్బంది జి నర్సింహ రెడ్డి లీడింగ్ ఫైర్ మెన్ ఆధ్వర్యంలో మంటలను అర్పడం జరిగింది గ్యాస్ సిలిండర్ ను బయటకు తీసుకువచ్చారు రెండు లక్షల విలువ 60వేల రూపాయలను 30 గ్రాముల బంగారం ను రక్షించడం జరిగిందని 290000 గల ఆస్తి నష్టం వాటిల్లిందని ఇంటి యజమాని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఫైర్ సిబ్బంది జి నర్సింహ రెడ్డి లీడింగ్ ఫైర్ మెన్ సిబ్బంది రాజ్ కుమార్ రవీందర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## బెల్కటూరు ఘనంగా మహిళా దినోత్సవం



తాండూర్ మార్చి 8 (ప్రజా జ్యోతి :

తాండూర్ మండలం బెల్కటూరు గ్రామంలో వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళాను అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి పార్వతమ్మ, అంగన్వాడీ టీచర్స్, గ్రామ సంఘం మహిళ ప్రతినిధులను శాలువాతో సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సంస్థలతో పాటు మహిళా సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

## లోక్ అదాలత్ లో 970 కేసులు పరిష్కారం




చేవెళ్ల మార్చి08 (ప్రజా జ్యోతి):

జాతీయ న్యాయ సంస్థ ఆదేశాల మేరకు చేవెళ్ళ కోర్ట్ లో మార్చి 03న మొదలైన జాతీయ లోక్ అదాలత్ 08 శనివారం ముగిసింది. సీనియర్ సివిల్ జడ్జ్ దశరథ రామయ్య, రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జ్ సాంబశివ నేతృత్వంలో 6 రోజులపాటు జరిగిన ఈ లోక్ అదాలత్ లో మొత్తం 970 కేసుల పరిష్కారం అయ్యాయి. ఈ మొత్తం కేసులకు గాను క్లయింట్స్ నుండి రూ.14 లక్షల 24 వేల 3 వందల 80 రూపాయల రుసుము చెల్లించగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందన్నారు. చేవెళ్ళ ట్రాఫిక్ సిఐ వెంకటేశం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి సెక్రెటరీ సత్యానందం, వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ రెడ్డి, లీగల్ కౌన్సిల్ కుమార్, మెంబర్స్ మల్లేష్ గౌడ్, అడ్వకేట్స్ పాండురంగారెడ్డి, రవీందర్ రెడ్డి, సీనియర్ సూపరింటెండెంట్స్ మహిపాల్ గౌడ్, కృష్ణవేణి, లీగల్ సర్వీస్ స్టాఫ్ నెంబర్స్ అనిల్, నర్సింలు, ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

మహిళా దినోత్సవం సందర్భంగా జిహెచ్ఎంసి కార్యాలయం నందనవనంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కార్పోరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదగాలంటే మనలో ఆత్మస్థైర్యం ఉండాలి విద్యను అభ్యసించాలి, తల్లిదండ్రులను గౌరవించాలి మొదటగా మన ఇంట్లో మన పిల్లలను చక్కదిద్దితే చుట్టుపక్క వాళ్లు మనల చూసి మారుతారు ఆ విధంగా కాలనీ మండలం జిల్లా రాష్ట్రము మొత్తం మారుతుంది,మహిళ, సరస్వతి, దేవి లక్ష్మీదేవి, కాళికాదేవి, అన్ని మనలోనే ఉన్నాయి కాబట్టి మనం సమయ సందర్భాన్ని బట్టి ఉపయోగించుకోవాలి అని కొనియాడారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి మహిళ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ ఎస్సై వంశీ, అయితగౌని శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోకు, ఏ ఈ జిహెచ్ఎంసి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అరిస్టాటిల్ పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మొయినాబాద్ మార్చి 8 ( ప్రజా జ్యోతి )

మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు రెవెన్యూలో గల అరిస్టాటిల్ పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళల సాధనలను స్మరించుకోవడం మరియు లింగ సమానత్వమని ప్రమోట్ చేయాడాన్ని లక్ష్యంగా పెట్టుకొని ఒక ప్రేరణాత్మక మరియు శక్తివంతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభించడంలో ప్రపంచ వ్యాప్తంగా మహిళలను వారి విజయాలను స్మరించడం మరియు వారి సాధనాలను గుర్తించడం ఎంత ముఖ్యమో తెలుసుకోవడం జరిగింది. ఈరోజు కేవలం మహిళల విజయాలను చెప్పుకోవడమే కాకుండా ప్రతి మహిళకు వారు ఎదగడానికి అవకాశం ఇవ్వాలని సమాజంలో వారిని ఉన్నత స్థానంలో నిలపాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పురుషులు స్త్రీల పట్ల గౌరవం మరియు మర్యాదలతో నడుచుకోవాలని, వారు ఇంత స్థాయికి ఎదగడానికి సహకరించాలని చెప్పారు మహిళలు అన్ని




రంగాలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రకరకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి. శ్రీనివాస్ రావు, డి. శ్వేత, టి. రమేష్, ఎస్. మల్లారెడ్డి, డి. విజయ్ భాస్కర్, ఎస్. రాకేష్, బి.త్రివేణి మరియు కళాశాల యాజమాన్య బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన దేవాలయం

చేవెళ్ల మార్చి 08(ప్రజా జ్యోతి):

చేవెళ్ళ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో ప్రతి రెండవ శనివారం నిర్వహించే పడి పూజ కన్నుల పండుగ గా జరిగింది. విష దర్శనం కోసం అయ్యప్ప మాల ధరించిన స్వాములు పడి పూజను నిర్వహించారు. గణపతి, సుబ్రమణ్యం, మాలిక పురొత్తమ్మ మంజు మాత, నాగరాజు, అయ్యప్ప స్వాముల కు అభిషేకం నిర్వహించారు. అనంతరం పడిపూజ కార్యక్రమాన్ని చేపట్టి పడిని ముట్టించారు. అయ్యప్ప భక్తులు ఆలపించిన అయ్యప్ప నామ సంకీర్తనలతో దేవాలయం మార్మోగింది. సమస్త భక్త జనకోటిని కరుణించాలని అయ్యప్పను వేడుకొన్నారు.అనంతరం ఆలయ పూజారి కిరణ్ పంతులు మాట్లాడుతూ అయ్యప్ప మాల ధరించడం మూలంగా చెడు వ్యసనాలకు దూరంగా వుండడంతో పాటు.. ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం దేవాలయంలో చేపట్టిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాల ధరించిన అయ్యప్ప స్వాములు



మానికాంత్ రెడ్డి, సుమంగల్ రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, తిరుపతి రెడ్డి, దయాకర్ రెడ్డి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పడిపూజ అనంతరం పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు దామోదర్ యాదవ్, తిరుపతి రెడ్డి, సుబుద్ధి గౌడ్, మద్దెలనర్సింలు (చింటూ), ఎం. దామోదర్, బాలయ్య, పాండు గురు స్వామి, ఊరెళ్ళ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రగణం లో ఉన్న పురాతన మైసమ్మ దేవాలయంలో విగ్రహాలు మాయం

– రాష్ట్రంలో దేవాలయాల పై వరుస దాడుల నేపథ్యంలో మొయినబాద్‌లో విగ్రహాల మాయం పై హిందూ సంఘాల ఆగ్రహం

మొయినాబాద్ మార్చ్ 08 (ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్నటువంటి పురాతన మైసమ్మ దేవాలయంలో విగ్రహం లేకపోవడంతో చుట్టూ ఉన్నటువంటి బండలు తొలగించడంతో అక్కడికి బిజెపి నాయకులు, బజరంగ్ దళ్ కార్యకర్తలు చేరుకొని అక్కడ జరిగిన సంఘటనను గమనించి ఆసుపత్రి అధికారులను వివరణ కోరగా వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం జరిగింది.దీంతో ఆగ్రహించిన హిందూ సంఘాలు ఆందోళన చేస్తామని హెచ్చరించారు,సంఘటన జరిగిన ప్రాంతంలో ఆలయాన్ని నిర్మించాలి, ఈ విధమైన ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం



చేస్తామని హెచ్చరించడం జరిగింది, ఈ ఘటన పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది, పోలీసులు దర్యాప్తు చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శ్రీకాంత్, బిజెవైఎం రాష్ట్ర ట్రెనింగ్ సెల్ కన్వీనర్ చిలుకూరి సుదీంద్ర, బజరంగ్ దళ్ జిల్లా గోరక్షా ప్రముఖ్ కాసుల సురేష్ గౌడ్, బాబు నాయక్, విక్రమ్ రెడ్డి,అభిలాష్ గౌడ్, ఎల్లేష్, హిందూ సంఘాల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## గ్రామ పంచాయితీ పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయ్యాలి

నారాయణ్ ఖేడ్ నియోజకవర్గం మార్చి 08(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలోని గ్రామ పంచాయితీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు విడుదల చేయ్యాలని పంచాయితీ కార్యదర్శులు కోరుతున్నారు. గత నల్లు, ఐదు నెలల నుండి బిల్లులు రాక సొంత నిధులతో గ్రామ పంచాయితీ పనులను తీరుస్తున్నారు. చలి చాలని జీతాలతో ఇబ్బంది పడుతున్న పంచాయితీ కార్యదర్శులు. వడ్డీకి లక్షల్లో అప్పులు చేసి గ్రామ పంచాయితీ పనులను నెట్టుకు రావడం చాలా ఇబ్బందికరంగా మారిందని వాపోయారు. చెత్త సేకరణ ట్రాక్టర్ ఇంధనం ఆయిల్, ట్రాక్టర్ మెయింటెనెన్స్, మరియు వీధి దీపాలు, బోరు మోటర్లు, తదితర పనులను పూర్తి చేయ్యాలంటే నిధులు లేక సొంత డబ్బుతో గ్రామాల్లో పనులు పూర్తి చేయ్యడానికి ఇబ్బందిగా ఉంది అంటునారు. పై అధికారులకు నిధుల కొరతకు ఫిర్యాదు చేస్తే మేము పంపే ప్రపోజల్ పంపుతున్నాము, ప్రభుత్వం నుంచి నిధులు రాకపోతే మా ఇంటి నుంచి ఇవ్వాలా అని పై అధికారులు చెబుతున్నారని గ్రామ పంచాయితీ కార్యదర్శులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయితీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయ్యలని పంచాయితీ కార్యదర్శులు కోరుతున్నారు.

# మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల మంత్రిత్వ శాఖ




ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషించే అంకురసంస్థలకు ప్రభుత్వం అండగా ఉంటుంది : కేంద్రమంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ మత్స్యరంగ వృద్ధి కోసం ఎన్ఎఫ్‌డీపీ మొబైల్ యాప్ ఆవిష్కరణ సులభ వినియోగం కోసం గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులోకి వచ్చిన యాప్ మత్స్య, ఆక్వారంగాల అభివృద్ధి కోసం రూ.1కోటి నిధులతో ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0ను ఆవిష్కరించిన కేంద్రమంత్రి రూ.33.46కోట్ల విలువైన 8 ఫిషరీస్ అంకురసంస్థలకు పీఎంఎంఎస్‌వై అనుమతులు మత్స్యరంగంలో ఆవిష్కరణలు, అభివృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంతో మత్స్య శాఖ, మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎమ్ఓఎఫ్ఏహెచ్-డీ) ఆధ్వర్యంలో తెలంగాణలోని హైదరాబాద్ వేదికగా మత్స్యరంగ అంకురసంస్థల సదస్సు 2.0ను నిర్వహించారు. మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎమ్ఓఎఫ్ఏహెచ్-డీ) మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లాలన్ సింగ్, ఆ శాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ ఎస్.పి.ఎస్. బాఘేల్, భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ సభ్యులు ప్రొఫెసర్ రమేశ్ చంద్, హర్యానా మత్స్య శాఖా మంత్రి శ్రీ శ్యామ్ సింగ్ రాణా, భారత ప్రభుత్వ మత్స్యశాఖ కార్యదర్శి డాక్టర్ అభిలక్ష్ లిఖీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పీఎమ్-ఎమ్ఎస్‌వై ఆధ్వర్యంలో రూపొందించిన నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ (ఎన్ఎఫ్‌డీపీ) మొబైల్ అప్లికేషన్‌ను ఈ కార్యక్రమంలో భాగంగా గౌరవ కేంద్రమంత్రి శ్రీ రాజీవ్ సింగ్ ఆవిష్కరించారు. ప్రస్తుతం గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న ఈ యాప్, అంకురసంస్థలు వివిధ విభాగాలను వినియోగించడానికి అలాగే పథకం ప్రయోజనాలను పొందడానికి అనుకూలంగా ఉండే ఇంటర్‌ఫేస్‌ను అందిస్తుంది. అలాగే, ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0ను కూడా ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఆవిష్కరించారు, మత్స్యరంగం, దాని అనుబంధ రంగాల్లో సాంకేతిక పురోగతిని ప్రోత్సహించడానికి కేటాయించిన 1 కోటి నిధులతో దీనిని ఏర్పాటు చేశారు. విజేతలైన పది అంకురసంస్థలకు మత్స్య, ఆక్వా రంగాల్లో ఉత్పత్తి, సామర్థ్యం, సుస్థిరతను పెంపొందించే వినూత్న పరిష్కారాలు అభివృద్ధి చేయడం కోసం ఆర్థిక ప్రోత్సాహకాలు, ఇంక్యుబేషన్ మద్దతు అందించనున్నారు.

# ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు.

**-సృష్టికి ఆధారం మహిళలే**

**- అల్లాదుర్గం సి ఐ రేణుకా రెడ్డి**

టేక్మాల్ (ప్రజాజ్యోతి/ప్రతినిధి):




టేక్మాల్‌లో కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో శనివారం ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి హాజరయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థులతో కలిసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సృష్టికి ఆధారం మహిళ అటువంటి మహిళ నేడు భూవి నుండి దివికి ఎదుగుతూ చదువుల్లో క్రీడల్లో ఇలా పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారు. ఈ రంగంలో లేము అని అనకుండా ప్రతి రంగంలో మేమున్నామంటూ ముందుకు నడుస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని, భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాదయ్య, నవతెలంగాణ విలేకరి కంది భాగయ్య, మహేందర్ రెడ్డి, కృష్ణ, అశోక్, రాములు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి మెదక్ ఎంసిహెచ్ ఆసుపత్రిలో ఘనంగా మహిళా దినోత్సవం

**- మహిళలపై చిత్తశుద్ధితోనే ఉచిత బస్ ప్రయాణం కల్పించాం**

**- ఎమ్మెల్యే డా మైనంపల్లి రోహిత్ రావు**

మెదక్ (ప్రజాజ్యోతి)



మహిళలు అన్ని రంగాల్లో సాధించాలని పట్టుదల ఉంటే ప్రతి విజయం మహిళదేనని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకోని మెదక్ ఎంసిహెచ్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డా. శివదయాల్ పుష్పగుచ్ఛాని అందజేసి స్వాగతం తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే ప్రతి రంగంలో మహిళలు ముందువరుసలో ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుండాలని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ కౌన్సిలర్ లు రాగి అశోక్, లక్ష్మీనారాయణ, ఎస్.డి. క్రిష్ణ, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, బాని, హరిత, వేదావతి, స్వరూప, సాదిక్, మైసన్, ఉమర్, తాహేర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు. కిరణ్ కుటుంబాని ఆదుకుంటాం. శుక్రవారం మెదక్ పట్టణంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ పిట్లంబేస్ కు చెందిన కిరణ్ హైద్రాబాద్ ఆసుపత్రికి తీసుకెల్తుండగా మార్గమధ్యలో చనిపోయిన విషయాని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ దృష్టికి తీసుకెల్లగా శనివారం మెదక్ లో పర్యటించిన ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రోడ్డు ప్రమాదంలో కిరణ్ మృతి చెందడం బాధాకరం అని ఆయన అన్నారు. కుటుంబాని అన్నివిధాలుగా ఆదుకుంటామని ఆయన భరోసానిచ్చారు.

## టిపిసిసి అధ్యక్షుని కలిసిన భీమ్ భరత్



చేవెళ్ల మార్చి 08(ప్రజా జ్యోతి):

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం చేవెళ్ళ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి, శంకర్ పల్లీ మండలం అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నసీరొద్దిన్, రవీందర్ రెడ్డి, ఇంద్ర రెడ్డి, శరత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్గీకరణ తర్వాతే ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలి

**- మాదిగ విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్**



చేవెళ్ల మార్చి 08(ప్రజా జ్యోతి):

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించిన తర్వాతే గ్రూప్ ఇతర ఫలితాలు విడుదల చేయాలని ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాని భాను ప్రసాద్ మాదిగ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత రాకముందే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 హెచ్ డబ్ల్యు ఓ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం వల్ల మాదిగ మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతు ందన్నారు. ఉద్యోగ నియమకాలు చేపట్టమని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగ నియమకాలకు సిద్ధపడటం చేపట్టడం మాదిగలకు తీవ్ర నష్టం చేయడమేనని అన్నారు. ఉద్యోగ నియామకాల ఫలితాలు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే అన్ని రకాల ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేటి నుంచి ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అన్ని జిల్లా మండల కేంద్రాలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపడతామని అన్నారు.

## మద్యం సేవించి వ్యక్తి మృతి

కొల్చారం (ప్రజాజ్యోతి )



అత్యధికంగా మద్యం సేవించి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో శనివారం నాడు వెలుగు చూసింది. పోలీస్ ల కథనం ప్రకారం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన మృతుడు ఎరుకల సుధాకర్ ( 56) మద్యానికి బానిసై నిత్యం తాగి ఇంట్లోకి వచ్చి గొడవ పడేవాడని కాగా రెండు రోజుల క్రితం తన కుటుంబ సభ్యులు మృతుడికి మద్యం తాగవద్దు అని ఎంత చెప్పిన వినకుండా రోజు మద్యం కు డబ్బులు ఇవ్వమని తన భార్య మంజులతో గొడవ పడేవాడని తెలిపారు. నిత్యం మాదిరి గానే శు క్రవారం ఉదయం మద్యం తాగడానికి భార్య మంజుల డబ్బులు ఇవ్వనందున ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. తిరిగి ఇంటికి రాలేదు. ఆందోళన తో ఎదురు చూస్తున్న కుటుంబికులకు రంగంపేట గ్రామంలో గల వైన్స్ కు ఎదురుగా ఉన్న ఫర్టిలైజర్ షాప్ పక్కన చనిపోయి ఉన్నాడని ఎరుకల పోచయ్య తెలుపడంతో హుటా హుటిన తన కుటుంబ సభ్యులు అందరూ వెళ్లి చూడగా మృతులు చనిపోయి ఉన్నాడని పేర్కొన్నారు. మృతుని పక్కనే ఆఫీసర్ ఛాయిస్ విస్కీ బాటిల్ పడి ఉన్నది. మృతుడు అతిగా మద్యం సేవించడం వలన చనిపోయినట్లు భాదితులు ఫిర్యాదు చేయగా ఎస్సై మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## న్యాయపరమైన వర్గీకరణ జరగాలి

**– ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బుచేంద్ర మాదిగ**



జహీరాబాద్, మార్చ్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )

న్యాయపరమైన ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగలతో పాటు ఎస్సీ ఉపకులాల వారందరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బుచేంద్ర మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రమైన కోహీర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగ డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమంలో బుచేంద్ర మాదిగ పాల్గొని మాట్లాడారు. జస్టిస్ షమీమ్అక్తర్ నివేదికలో ఉన్న లోపాలను సరిచేసి ఎస్సీ జాబితాలోని అన్ని కులాలకు ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందేలా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అలాగే త్వరలోనే జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మాదిగ కులానికి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు మండలంలోని ఆయా గ్రామా లకు చెందిన మాదిగలు డప్పు వాయిద్యాలతో అంబేద్కర్ చౌకీ ప్రాంతం నుంచి కొత్త బస్టాండ్ వరకు డప్పుల ప్రదర్శనను నిర్వహించారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవి మాదిగ, జహీరాబాద్ ఇంచార్జ్ ఉల్లాస్ మాదిగ, నాయకులు రాయిపల్లి రామచందర్, కవేలి కృష్ణ, నాగరిగారి సంపత్‌కుమార్, ఎం సునీల్, ముర్దల్, సందీప్, బి.సంపత్, సుదీర్‌కుమార్, జైరాజ్, మున్న రాజేందర్ తదితరులు ఉన్నారు.

## భూచినెల్లి పారిశ్రామిక వాడలో గుంతల మయం అయిన రోడ్లు

- ప్రమాదాలకు గురవుతున్న కార్మికులు, ప్రజలు
- వెంటనే కొత్త రోడ్స్ వేయాలి, లైట్లు వెలిగేలా చూడాలి
- సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్

జహీరాబాద్, మార్చ్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )



పట్టణములోని బూచినెల్లి ప్రాంతంలో ఉన్న పారిశ్రామిక వాడలో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని గుంతల మయంగా మారడం తో ప్రమాదాలు జరుగుతున్నాయని బండ్లు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, తక్షణమే కొత్త రోడ్స్ వేయాలనీ, ప్రమాదల భారీ నుండి కార్మికులను, ప్రజల్ని కాపాడాలని సిఐటియు పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. శనివారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో ధ్వంసమైన రోడ్లను పరిశీలిం చిన అనంతరం మహిపాల్ మాట్లాడుతూ వేలాది మంది కార్మికులు, ప్రజలు తిరిగే రోడ్లు పరిశ్రమలకు డ్యూటీకి వెళ్లేందుకు ఇబ్బందిగా మారిందని ఉదయం ఫస్ట్ షిఫ్టు రావడం, సెకండ్ షిఫ్టు వెళ్ళేప్పుడు, నైట్ షిఫ్ట్ కార్మికులు డ్యూటీకి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని, రోడ్లు పూర్తిగా గుంతల మయంగా మారడంతో పాటు లైట్లు కూడా లేక కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై కింద పడిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ సమస్య పరిష్కారానికి టీజీఐఐసీ అధికారులు, ప్రభుత్వం అదే రకంగా బూచి నెల్లి, బూర్డి పాడు తుంకుం ట గ్రామాలకు వెళ్లే రోడ్లు కూడా పూర్తిగా పడయ్యాయని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సందీప్ రెడ్డి మధుకర్ దేవిదాస్ రాంషెట్టి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి )



మెదక్ మండలం పేరూరు గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట శనివారం నిర్వహించారు. ఈ మహోత్సవంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి అనుగ్రహంతో గ్రామం పచ్చగా ఉండాలని ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా మాజీ ఎమ్మెల్యేని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పి ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్, మాచవరం పిఎసిఎస్ చైర్మన్ లు హనుమంత్ రెడ్డి, సీతారామయ్య నాయకులు జయరాం రెడ్డి, కిష్టయ్య, ప్రభాకర్,రామచంద్ర రెడ్డి, ఏగొండ, రాములు,మల్లేశం, శ్రీధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారికత దిశగా తెలంగాణ అందోల్ జోగిపేట పట్టణ కౌన్సిలర్ చిట్టిబాబు

అందోలు, మార్చ్08 (ప్రజా జ్యోతి):



తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని ఆ దిశగానే మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు మహిళలని వ్యాపార రంగంలో భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టిందని అందోల్ జోగిపేట పట్టణ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రవాణా వ్యవస్థలో ఆర్టీసీ బస్సుల యజ మానులుగా ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలను నిర్ణయిస్తు ఈ సంక్షేమ పథకానికి సంబంధించి కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. మహిళలకు సరైన సహకారం అందిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని అనేది వాస్తవం. ఇంటిని చక్కబెట్టినట్టే తాము నిర్వహించే వ్యాపారాన్ని కూడా మెరుగ్గా నిర్వహిస్తారని భావించిన తెలంగాణ ప్రభుత్వం పలు రంగాల్లో వారికి ప్రోత్సహించడం జరుగు తుంది. మహిళా సమాఖ్య ఆధ్వర్యం లో క్యాంటీన్ల నిర్వహ ణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహ ణ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం వంటి కార్య క్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను గౌరవించాలనే ఉద్దేశంతో ఈ పథకానికి ఈరోజు ప్రారంభించచిందని భవిష్యత్తులో కూడా మహిళలు అన్ని రంగాల్లో రాణించుటకు తమ ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## వృద్ధుడు ఆత్మహత్య – కుటుంబ కలహాలే కారణమా..

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 08



సంగారెడ్డి జిల్లా బొమ్మరెడ్డి గూడెంలో విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన [65] ఏళ్ల మూడ్ తుకారం తండ్రి కేస్య, శనివారం మధ్యాహ్నం తన స్వగ్రామంలోని పంట పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.తుకారం ఓడీఎఫ్ రిటైర్డ్ ఉద్యోగి కాగా, ప్రస్తుతం సంగారెడ్డిలో నివాసం ఉంటున్నాడు. ఆయనకు ఐదుగురు కుమార్తెలు ఉన్నారు.ముగ్గురికి వివాహం కాగా, మిగిలిన ఇద్దరికి వివాహం జరగకపోవడంతో కుటుంబంలో విభేదాలు ఏర్పడ్డాయి. ఈ కుటుంబ కలహాలే ఈ ఘోర నిర్ణయానికి కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సంఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. కుటుంబ సభ్యుల నుంచి సమాచారం తీసుకొని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.